ఈనాటి

RNI-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU.. Telugu Daily

https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 5 | శనివారం 4, అక్టోబర్ 2025 | పేజీలు - 12 | వెల - రూ.. 5

Published From - Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Nellore, chittoor, Tirupati




## పటిష్టంగా భారత ఆర్థిక వ్యవస్థ



### ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా భారత్‌కు వుంది... కేంద్ర మంత్రి

**న్యూఢిల్లీ,అక్టోబర్ 3 :** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ

మిగతా 2లో

## పాక్ మిగ్‌లను కూల్చేశాం.. ఎయిర్ చీఫ్

### మనదేశ వాయుసత్తా ఏమిటో పాకిస్తాన్‌కు రుచి చూపించాం..

### పాకిస్తాన్‌కు చెందిన పది ఎయిర్‌జెట్‌లను కూల్చేశాం.. వాయుసేన అధిపతి



**న్యూఢిల్లీ,అక్టోబర్ 3 :** ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత వాయుసేన సత్తా ఎలాంటిదో ప్రపంచం చూసిందని వాయుసేన అధిపతి ఏపీ సింగ్ తెలిపారు. శత్రువుల స్థావరాలను గురిచూసి కచ్చితంగా కొట్టామని.. ఆ సమయంలో భారత్

మిగతా 2లో

### గోదావరి పుష్కరాల్లోగా

# పోలవరం పూర్తి కావాలి

### 2026 జనవరికి ఎడమకాలువ పనులు పూర్తి కావాలి

### నవంబర్ నుండే ప్రధాన డ్యాం పనులు మొదలు పెట్టండి

### పనులు డిశంబర్ 2027కి పూర్తి చేయాలి

### జలవనరుల శాఖ సమీక్షలో సిఎం



**అమరావతి, అక్టోబరు 3:** గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలనే లక్ష్యంతో పనులు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను, కాంట్రాక్టు సంస్థలను ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా లక్ష్యానికి అనుగుణంగా వేగంగా పనులు పూర్తి చేయాలని సీఎం సూచించారు. సచివాలయంలో శుక్రవారం పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. కేంద్ర జలసంఘం, నిపుణుల కమిటీ నుంచి ఎప్పటికప్పుడు ప్రాజెక్టు పనులపై అనుమతులు తీసుకుని పనుల్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ వద్దని ముఖ్యమంత్రి అధికారులకు సూచనలు జారీ చేశారు. డయాఫ్రం వాల్ మొత్తం 63,656 క్యూబిక్ మీటర్లకు గానూ 37,302 క్యూబిక్ మీటర్ల మేర పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. బట్రస్ డ్యామ్ పనులు వందశాతం పూర్తి అయినట్టు తెలిపారు. వైబ్రో కాంపాక్షన్ పనులు

మిగతా 3లో

### అందరం కలసి వుండాలన్నదే

# అలయ్ బలయ్

### కులమతాలగా విడదీసి పబ్బం గడుపు కోవాలంటే కుదరదు..

### భిన్నత్వంలో ఏకత్వమే మన బలం..

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



మిగతా 2లో

**హైదరాబాద్,అక్టోబర్ 3 :** వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు.

### 9న అనకాపల్లికి

# వైయస్ జగన్



**అనకాపల్లి, అక్టోబర్ 3 :** వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ నెల 9వ తేదీన అనకాపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శించి.. జరిగిన పనులను పరిశీలిస్తారని వైఎస్సార్సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.."వైఎస్ జగన్ హయాంలో చేపట్టిన 17 మెడికల్ కాలేజీల నిర్మాణం ఒక చరిత్ర. కానీ, విద్యా వైద్యాన్ని చంద్రబాబు నిర్వీర్యం చేస్తున్నారు. ఏకంగా అందులో పది మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్నారు. తన అనునాయులకు మెడికల్ కాలేజీలను కట్టబెడుతున్నారు. తద్వారా జగన్కు మంచి పేరు రాకుండా అడ్డుకుంటున్నారు. కానీ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వైఎస్సార్సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. చంద్రబాబు ఆరోగ్యశ్రీని నిర్వీర్యం

మిగతా 2లో

### ఇన్‌చార్జ్ మంత్రులు సమన్వయం చేసుకోవాలి

# ఎమ్మెల్యేలు నోరు జారొద్దు

### కేబినెట్ భేటీ ముగిశాక పలు అంశాలపై బాబు క్లాస్

**అమరావతి,అక్టోబర్ 3:** అసెంబ్లీలో కొందరు ఎమ్మెల్యేలు ఇష్టారీతిన మాట్లాడారు.. వారిని నియంత్రించాల్సిన బాధ్యత ఇన్‌ఛార్జి మంత్రులదేనని సీఎం చంద్రబాబు అన్నారు. ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జి మంత్రుల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత పలు అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. శాఖాపరంగా ఎలాంటి విమర్శలొచ్చినా గట్టిగా స్పందించాలి. చరిత్రలో తొలిసారి 93శాతం రిజర్వాయర్లు నింపాం. విజన్-2047లోని 10 సూత్రాల్లో ఇదో కీలక పరిణామం. పూర్వోదయ పథకం ద్వారా ఉద్యాన, ఆక్వా రంగాల్లో రాష్ట్రానికి రూ.65వేల కోట్లు వచ్చే అవకాశముంది. అన్ని ప్రాంతాల్లోనూ విజయవాడ ఉత్సవ్ తరహాలో ఈవెంట్లు పెట్టాలి. స్థానిక పండుగలను ప్రోత్సహించేలా నెలకో ఈవెంట్ పెట్టాలి. కడపలో జిందాల్ ఉక్కు పరిశ్రమను 2028లోపు పూర్తి చేస్తాం. ఈ నెల 16న ప్రధాని కర్నూలు పర్యటనను విజయవంతం చేయాలని సీఎం సూచించారు.అయితే, చామ్ విధానంలో పట్టణాభివృద్ధి చేపట్టిన నిర్మాణాలు ఇతర శాఖలు అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు తెలిపారు. పూర్వోదయ పథకంలో ఏపీకి స్థానం లభించిన విషయాలు మంత్రులతో పంచుకున్నారు. ఏ పథకం ద్వారా దాదాపు రూ.

మిగతా 2లో



### బన్ని ఉత్సవం

# రక్తసిక్తం



### పగిలిన తలలు విరిగిన ఎముకలు ఇద్దరి మృతి భారీగా ..గాయాలు



లోపలి పేజీలో..


# పుష్కరాల్లోగా పోలవరం పూర్తి కావాలి - సీఎం ఆదేశాలు

(మొదటి పేజీ (తరువాయి)

కూడా 74 శాతం మేర పూర్తైనట్టు సీఎంకు తెలియచేశారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పనులు పూర్తి కావాలని సీఎం స్పష్టం చేశారు. ప్రాజెక్టులో ప్రధాన డ్యామ్ ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనుల్ని నవంబరు 1 నుంచే ప్రారంభించాలని.. 2027 డిసెంబరుకు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పోలవరం కుడి కాలువను అనుసంధానించే సొరంగాల నిర్మాణం, ఎడమ కాలువకు అనుసంధానం చేసేలా అప్రోచ్ ఛానల్, హెడ్ రెగ్యులేటర్, ఇరిగేషన్ టన్నెల్, కేవల్ బండ్ లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన ఎడమ కాలువను 2026 జనవరి నాటికల్లా అనకాపల్లి వరకూ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ, నిర్వాసితులకు పరిహార, పునరావాసాన్ని నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.

**పోలవరం వద్ద పర్యాటక ఆకర్షణలు**

దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న పోలవరం వద్ద పర్యాటకులను ఆకర్షించేలా నిర్మాణాలు ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రాజెక్టు నుంచి భద్రాచలం, పాపికొండలు, దిగువన ధవళేశ్వరం వరకూ వివిధ ప్రాంతాలను అద్భుతంగా తీర్చిదిద్దాలన్నారు. పోలవరం ప్రాజెక్టు కనెక్టివిటీ కింద ఐకానిక్ రోడ్డు నిర్మించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిని జాతీయ రహదారికి అనుసంధానించేలా చూడాలన్నారు. రాజమహేంద్రవరం కేంద్రంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేసేలా అఖండ గోదావరి ప్రాజెక్టును చేపట్టాలన్నారు. పోలవరం ప్రాజెక్టులో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఆర్టీజీఎస్‌కు అనుసంధానించాలని సూచించారు. వచ్చే వర్షాకాల సీజన్‌లోగా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షకు సీఎస్ కే.విజయానంద్, జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.



# కలసి వుండాలన్నదే అలయ్ బలయ్

(మొదటి పేజీ (తరువాయి)

తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు. ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు.







# ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక సాయం

## విజయవాడ సింగ్ నగర్‌లో సీఎం శ్రీకారం.. అమరావతిలో భూముల సమీకరణ

## జలవనరుల శాఖ పనులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

**అమరావతి,అక్టోబర్ 3 :** ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం అందించే పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. విజయవాడ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఈ పథకాన్ని సీఎం ప్రారంభిస్తారు. ఈ మేరకు పథకం ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశమై 20 అజెండా అంశాలపై చర్చించింది. ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్) పాలసీ 2024-29 అనుబంధ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవనరుల శాఖకు సంబంధించి వివిధ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కారవాన్ పర్యాటకానికి, అమృత్ పథకం 2.0 పనులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతికి భూసేకరణ విషయంలో కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు ఆమోదం తెలిపింది. అమరావతిలో వివిధ పనుల వేగవంతానికి స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పీవీ) ఏర్పాటుకు ఆమోదముద్ర వేసింది. అమరావతి సహా రాష్ట్రవ్యాప్తంగా పలు సంస్థలకు భూకేటాయింపుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. కుష్టు వ్యాధి పదం తొలగించేందుకు వీలుగా చట్టసవరణ చేయాలని నిర్ణయించింది. విద్యుత్ శాఖకు సంబంధించి పలు ప్రతిపాదనలకు, కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించింది. అలాగే, రాజధాని నిర్మాణం లో మరో కీలక ముందడుగు పడింది.రాజధాని అమరావతి కోసం భూ సేకరణ కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. భూములు ఇవ్వని కొందరు రైతుల నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్. లో నిర్ణయం తీస్కున్నారు మేరకు ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.అమరావతిలో పనుల కోసం ఎస్‌పీవీ ఏర్పాటుకు ఆమోదం లభించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులు చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. అలాగే, కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలకు సైతం మంత్రి మండలి ఆమోదం లభించింది.



# ఎన్నాళ్లిలా..! ఆర్డీటీతో ఆట..?

## మనోభావాలతో ఆడుకుంటున్న పాలకులు... అదిగో ఇదిగో అంటూ మభ్యపెడుతున్న వైనం
## అందరివీ పైపై మాటలే.. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకుంటోందా..? ఎన్నో అనుమానాలు...

**తెలుగోడు ప్రతినిధి..** ఆర్డీటి ఎఫ్‌సీఆర్ఏ సాధనలో ఎందరో పాత్రధారులు.. ఆ పాత్రలు నిజమేనా అనే అనుమానాలు ఉమ్మడి అనంతపురం జిల్లా వాసులకు వెంటాడుతోంది. అదిగో ఇదిగో అంటూ అనంత పేద ప్రజల మనోభావాలతో పాలకులు ఆడుకుంటున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అందరివీ పైపై మాటలే గానీ కార్యాచరణ మాత్రం శూన్యమనే చర్చలు జరుగుతున్నాయి. అసలు ఆర్డీటి ఎఫ్‌సీ ఆర్ఏ గురించి రాష్ట్ర ప్రభుత్వమే పట్టించుకుంటోందా అనే అనుమానాలు జిల్లా ప్రజలకు వెంటాడుతోంది. చేయీ చేయీ కలుపుదాం.. ఆర్డీటిని కాపాడుకుందాం అంటూ సేవ్ ఆర్డీటి పేరిట వేలమంది స్వచ్ఛందంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏదో ఓ చోట నిరసనలు వ్యక్తం చేస్తూనే వున్నారు. కొద్ది రోజుల క్రితం జిల్లా కేంద్రమైన అనంతపురంలో భారీ సంఖ్యలో ప్రజలు హాజరై కలెక్టరేట్‌నే ముట్టడించారు. దీంతో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన పలువురు నేతలు ఆర్డీటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత తమకుందని, కేంద్రప్రభుత్వంతో మాట్లాడి ఆర్డీటి ఎఫ్‌సీ ఆర్ఏని పునరుద్ధరించే విదంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో తమ గళం వినిపించారు. వీరిలోనే కొందరు గతంలో కేంద్ర హోంమంత్రిని కూడా కలసి ఆర్డీటి గురించి వివరించారు. ఒక వారంలో చేస్తామని కేంద్రమంత్రి మాట ఇచ్చారని అక్కడికి వెళ్లి వచ్చిన నాయకులు ప్రకటించిన విషయమూ విదితమే.. కొద్ది రోజుల క్రితం ఆర్డీటి నిర్వాహకులు మాంచోఫెర్రర్ మంత్రి నారాలోకేష్‌ను స్వయంగా కలసి ఆర్డీటి సమస్యను పరిష్కరించేలా కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరిన సంఘటనా చోటుచేసుకుంది. అప్పుడు మంత్రి నారాలోకేష్ ఆర్డీటి గురించి గొప్పగా ఏవేవే పెద్ద మాటలే మాట్లాడి కచ్చితంగా సమస్యను పరిష్కరింపజేస్తామని హామీ కూడా ఇచ్చారు. ఇక వైసీపీ గురించి మాట్లాడితే వైసీపీ నాయకులు మీడియా ముందు ఆర్డీటికి అనుకూలంగా గళం విప్పుతున్నారు గానీ పార్టీ తరపున పోరాడేందకు ముందుకు రాకపోవడం గమనిస్తున్న ప్రజలు వైసీపీ పెద్ద డ్రామాలాడుతోందని విమర్శిస్తున్నారు. అభరోసా.. ఈభరోసా అంటూ జిల్లా కేంద్రాల్లో భారీ ఎత్తున నిరసనలు వ్యక్తం చేసిన వైసీపీ ఆర్డీటి సమస్యపై ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎందుకు నిరసనా కార్యక్రమం చేబట్టడం లేదన్నది ప్రశ్నార్థకం. పదే పదే పలువురు ప్రజా సంఘాలు, ఆర్డీటి ద్వారా లబ్దిపొందిన వారిలో కొందరు, ఆర్డీటి వుంటే పేదలకు మంచి జరుగుతుందని నమ్మే సామాన్యులు రోడ్లపైకి వచ్చి ఆర్డీటి సమస్యను తీర్చాలని గళం విప్పుతున్నారు. ప్రజలు అత్యధికంగా రోడ్లపైకి వచ్చినప్పుడు మాత్రమే అదికార, విపక్ష పార్టీల నాయకులు ఆర్డీటి గురించి మాట్లాడుతారు గానీ ఇతర సమయాల్లో కనీసం పట్టించుకోవడం లేదని, అందుకే ఆర్డీటి సమస్య తీరడం లేదని కొందరు విద్యావంతుల వాదన. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధుల్లానే రాష్ట్ర ప్రభుత్వం కూడా నిరసనలు వ్యక్తం చేస్తున్న ప్రజానికాన్ని అదుపు చేసేందుకే అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తోంది గానీ ఆర్డీటి సమస్య తీర్చాలన్న ధ్యాస ప్రభుత్వానికి లేదని కొందరు ప్రజా ప్రతినిధులే చెప్తుండటం గమనార్హం. ఆర్డీటి సమస్యను తీర్చుండటంటూ పెద్దఎత్తున రోడ్లపైకి వస్తున్న ప్రజలు ప్రజా ప్రతినిధులను ఎక్కడ ముట్టడిస్తారోనని వారం పదిరోజులు అంటూ మభ్యపెడుతున్నారన్న తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. నిజానికైతే ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వం వద్ద ఈ ప్రస్తావన సరిగా జరగడం లేదనిపిస్తోందని ఓమాజీ ఎంపీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం గమనార్హం. దీన్నిబట్టి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆర్డీటీతో ఆడుకుంటున్నాయనీ.. ఈ ఆట ఎన్నాళ్లిలా కొనసాగుతుందో వేచి చూడాల్సిందేనని చెప్పుకోవచ్చు..



మంత్రి నారాలోకేష్‌తో ఆర్డీటి నిర్వాహకులు మాంచో.. (ఫైల్‌ఫోటో)

**ధర్మపోరాటానికి దిగుతున్న దివ్యాంగులు...** ఆర్డీటి ఎఫ్‌సీ ఆర్ఏ కోసం జిల్లాలోని దివ్యాంగులు ధర్మపోరాటానికి సిద్ధమవుతున్నారు. ఈనెల 6వ తేదీన అనంతపురం కలెక్టర్ కార్యాలయం ముందు దివ్యాంగుల ధర్మపోరాట సభను నిర్వహించేందుకు కార్యాచరణ పూర్తీ చేసినట్లు సమాచారం. ఉమ్మడి అనంతపురం జిల్లానుంచి భారీ సంఖ్యలో దివ్యాంగులు హాజరై నిరసన వ్యక్తం చేయనున్నారు.

# పటిష్టంగా భారత ఆర్థిక వ్యవస్థ

(మొదటి పేజీ (తరువాయి)

సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు. ఇందుకు అనేక విధాలుగా కసరత్తు చేసిందన్నారు. భారత్ ఆర్థిక పురోగతి కారణంగానే గట్టిగా నిలబడగలుగుతోందన్నారు

# పాక్ మిగ్‌లను కూల్చేశాం

(మొదటి పేజీ (తరువాయి)

శక్తిని ప్రపంచ దేశాలు చూశాయన్నారు. త్రివిధ దళాల సమన్వయంతో పాక్‌కు చెందిన పది ఫైటర్ జెట్ విమానాలను ధ్వంసం చేశామన్నారు. వాటిలో ఎఫ్-16, ఎఫ్ -17 యుద్ధ విమానాలు ఉన్నట్లు తెలిపారు. పాక్‌లోని దాదాపు 300 కి.మీ.ల లక్ష్యాలను ఛేదించినట్లు ఆ దేశాన్ని మోకాళ్లపై కూర్చొనేలా చేశామన్నారు. ఆపరేషన్ సమయంలో కేంద్రం సైన్యానికి పూర్తి స్వేచ్ఛనివ్వడంతో మన సైన్యం శత్రుదేశానికి చుక్కలు చూపించిందని పేర్కొన్నారు. ఇతర దేశాలతో ఘర్షణలు తలెత్తిన సమయాల్లో వాటిని ఎదుర్కోవాలి, పరిష్కరించుకోవాలనే విషయాలను భారత్ నుంచి నేర్చుకోవాలని ప్రపంచ దేశాలకు సూచించారు. భవిష్యత్తు సవాళ్లను అధిగమించేందుకు రక్షణరంగంలో స్వావలంభన కోసం 'సుదర్శన చక్ర'ను తయారుచేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం ఇప్పటికే త్రివిధ దళాలు పనిని ప్రారంభించాయని తెలిపారు. ఇకపోతే మనం ఆపరేషన్ సిందూర్ తరవాత ఇప్పుడు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నామని అన్నారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కనేందుకు కూడా సన్నద్ధంగా ఉన్నామన్నారు. మన అస్త్రశస్త్రాలు అన్నీ గేమ్ ఛేంజర్‌లేనని అన్నారు. స్వయంసహాయక శక్తితో భారత్ తిరుగులేని సామర్థ్యం సాధించిందని అన్నారు. మన ఆయుధ సంపత్తి తిరుగులేని దన్నారు.

# 9న అనకాపల్లికి వైయస్ జగన్

(మొదటి పేజీ (తరువాయి)

చేశారు. కళ్లుండి కబోదుల్లా టిడిపి నేతలు వ్యవహరిస్తున్నారు. స్పీకర్ అయ్యన్న అవగాహనతో మాట్లాడాలి. ఆయన మెడికల్ కాలేజీని సందర్శిస్తే నిర్మాణం జరిగిందో లేదో తెలుస్తుంది. మెడికల్ కాలేజ్ నిర్మాణం జరగకపోతే ప్రైవేటీకరణ ఎలా చేస్తున్నారు. చంద్రబాబు నిర్ణయాలపై ప్రజలు ఛీ అంటున్నారు. అయినా ఆయన సిగ్గు తెచ్చుకోవడం లేదు. కేవలం జగన్ మీద కక్ష సాధింపు చర్యతో మెడికల్ కాలేజీలను అమ్మేస్తున్నారు అని అన్నారు.మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ.. వైఎస్ జగన్ అధికారంలోకి రాకముందు 11 మెడికల్ కాలేజీలు రాష్ట్రంలో ఉండేవి. వైయస్ జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారు. పేదవాడికి ఆధునిక వైద్యం అందించాలనే లక్ష్యంతో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నర్సీపట్నం మెడికల్ కాలేజీను వైఎస్ జగన్ సందర్శిస్తారు.

# ఎమ్మెల్యేలు నోరు జారొద్దు

(మొదటి పేజీ (తరువాయి)



65 వేల కోట్లు ఉద్యాన, ఆక్వా రంగాలకు వచ్చే అవకాశం ఉంది. యానిమల్ హాస్టళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.. విజయవాడ ఉత్సవ్ తరహాలో నెలకో ఈవెంట్ రాష్ట్రంలో స్థానిక పండుగల్ని ప్రోత్సహించేలా అన్ని ప్రాంతాల్లో చేపట్టాలి అన్నారు. కర్నూల్ లో ఈ నెల 16వ తేదీన ప్రధాని మోడీ పర్యటన విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

# విండోస్ 10 కాలం చెల్లింది




**న్యూఢిల్లీ,అక్టోబర్ 3:** కంప్యూటర్‌లో విండోస్ 10 వాడుతున్న వారికి ఇదో హెచ్చరిక. విండోస్ 10 వాడుతున్న వారికి త్వరలో మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేయనుంది. అక్టోబర్ 14 నుంచి ఎలాంటి సెక్యూరిటీ అప్‌డేట్స్ విడుదల చేయబోమని స్పష్టంచేసింది. ఒకవేళ ఇప్పటికీ ఈ ఆపరేటింగ్ సిస్టమ్‌నే వాడుతుంటే 11కు అప్‌డేట్ అవ్వాల్సిందే. విండోస్ 10కు సపోర్ట్ నిలిపివేయనున్నట్లు దాదాపు రెండేళ్ల క్రితమే మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఆ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. విండోస్ 10కు మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేసినా ఎప్పటిలానే ఓఎస్ పని చేస్తుందని మెక్రోసాఫ్ ప్రతినిధి తెలిపారు. అయితే, సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రం రావని స్పష్టంచేశారు. దీనివల్ల భద్రతా పరమైన రిస్కులు, మాల్‌వేర్, కంపాటబిలిటీ వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో బ్రౌజింగ్ చేసే వారికి రిస్క్ పొంచి ఉంటుందని పేర్కొన్నారు. అయితే, సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ అప్‌డేట్స్ మాత్రం 2028 అక్టోబర్ వరకు కొనసాగుతాయని మైక్రోసాఫ్ట్ స్పష్టంచేసింది. ఇది ప్రాథమిక స్థాయిలో భద్రతను మాత్రమే అందించగలదు. అలాగే, ఆపరేటింగ్ సిస్టమ్ సెక్యూరిటీ అప్‌డేట్స్‌తో పోలిస్తే యాంటీ వైరస్‌లు ఇచ్చే భద్రత అంతంతమాత్రమేనని పేర్కొంది. ఒకవేళ పూర్తి స్థాయిలో భద్రత కోరుకునేవారైతే ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్‌ను ఎంపిక చేసుకోవచ్చని మైక్రోసాఫ్ట్ సూచించింది. దీనికి కొంతమొత్తం చెల్లించాల్సి ఉంటుంది. అక్టోబర్ 15 నుంచి డివైజ్ సెట్టింగ్స్‌లో సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్‌ను అందుబాటులో ఉంటుంది. మైక్రోసాఫ్ట్ విండోస్ 10ను లక్షలాది మంది వినియోగిస్తున్నారు. వారంతా 11కు అప్‌గ్రేడ్ అయ్యేలా చూడాలన్నది మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. అందుకే విండోస్ 11కు అప్‌గ్రేడ్ అవ్వకపోతే సెక్యూరిటీ అప్‌డేట్స్ నిలిపివేస్తామంటోంది. ఏదైనా కారణం చేత విండోస్ 10లోనే కొనసాగాల్సి వస్తే.. డబ్బులు పెట్టి ఎక్సటెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ ప్రోగ్రామ్ కింద సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు ఈ ఈఎస్‌యూ ప్రోగ్రామ్‌లో కేవలం సెక్యూరిటీ అప్‌డేట్స్ మాత్రమే లభిస్తాయి. కొత్త ఫీచర్లు గానీ, డిజైన్ మార్పిడి రిక్వెస్టులు గానీ, నాన్ సెక్యూరిటీ రిక్వెస్టులు గానీ అందించదు.



వైయస్ జగన్‌తో వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ మెంబర్ బొంబాయి రమేష్ నాయుడు

# వైకాపా స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా బొంబాయి రమేష్ నాయుడు

### విధేయతకు మరోసారి పట్టం.. జగనన్నకు కృతజ్ఞతలు..

**యాడికి , అక్టోబర్ 3 :**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో యాడికి మండలానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంబాయి రమేష్ నాయుడుని స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా ఎంపిక చేశారు. ఈ మేరకు వైసిపి పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత జగన్, వైసిపి ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జగనన్న తనపై ఉంచిన నమ్మకాన్ని నూటికి నూరు శాతం నిలబెట్టుకుంటానన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, జగనన్న గారికి వైసీపీ పార్టీకి మంచి పేరు తీసుకురావడమే లక్ష్యంగా తన శక్తికి మించి కష్టపడతానని ఆయన పేర్కొన్నారు.

# పనులు చేయాలా.. వద్దా..

### చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయండి
### ఎమ్మెల్యే చెబితే బిల్లులు ఆపుకోండి..
### ఎవరో చెబితే ఎలా ఆపుతారు..
### బిల్లుల మంజూరుపై గళమెత్తిన సర్పంచులు ..
### ఎంపీపీ, ఎంపీడీఓ జోక్యంతో సద్దుమనిగిన సమస్య ..



మండల సాధారణ సర్వసభ్య సమవేశంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యుల మధ్య వాగ్వివాదం

**పామిడి, అక్టోబర్ 3:**
ఎమ్మెల్యే చెబితే బిల్లులు ఆపుకోండి, ఎవరో చెబితే ఎలా ఆపుతారంటూ మండల సాధారణ సర్వసభ్య సమవేశంలో బిల్లులు మంజూరుపై సర్పంచులు గళమెత్తారు. మండల ప్రజాపరిషత్ కార్యలయంలో శుక్రవారం ఎంపీపీ భోగాతి మురళీమోహనరెడ్డి అధ్యక్షతన ఎంపీడీఓ తేజోష్ణ ఆధ్వర్యంలో జరిగిన మండల సాధారణ సర్వసభ్య సమవేశంలో బిల్లులు మంజూరుపై సర్పంచులు గళమెత్తారు. ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీర్ తన శాఖకు సంబందించిన నివేదికను వివరిస్తున్న క్రమంలో చేసిన పనులకు బిల్లులను ఎందుకు మంజూరు చేయటం లేదని గ్రామపంచాయతీల్లో అసలు పనులు చేయాలా వద్దా అంటూ సర్పంచులు ప్రశ్నించటంతో బిల్లుల చెల్లింపుపై కొన్ని ఆదేశాలు వచ్చిన మాట వాస్తవమే అని, పనులు చేయవద్దని తామెప్పుడూ చెప్పమని మీరంతా పనులు చేయాలని తెలిపారు. చేసిన పనులకు ఇప్పటికీ బిల్లులు చెల్లించలేదని చేయబోయే పనులకు బిల్లులు ఎలా ఇస్తారని రాజ్యాంగ బద్దంగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులంటే మరీ ఇంతటి నిర్లక్ష్యమా అంటూ మండిపడ్డారు. ఈనేపద్యంలో ఓ ఎంపీటీసీ సభ్యుడు కలుగజేసుకుని అత్యవసరమైన వాటికి ప్రధాన్యతను బట్టి బిల్లులను చెల్లించలంటూ సంబందిత అదికారులకు ఆదేశాలు వచ్చాయని నేను ఎమ్మెల్యేను కలిసినప్పుడు ఇదివరకూ గ్రామపంచాయతీల్లో నిధులను అనవసరంగా వెచ్చించారని భవిష్యత్తుకు దృష్టిలో పెట్టుకుని అత్యవసర పరిస్థితులకు అనుగుణంగా నిదులను మంజూరు చేయాల్సివుందని తెలియజేసినట్లు వివరించారు. బిల్లుల చెల్లింపు విషయంలో గతంలో ప్రజాప్రతినిధులకు ఎప్పుడూ ఇలాంటి దుస్థితి దాపురించలేదని ప్రస్తుత తరణంలో ఇంత నిర్లక్ష్యం ఎందుకో అంతుపట్టని విదంగా తయారయిందన్నారు. అప్పులు చేసి పనులను చేపట్టామని బిల్లులు మంజూరు చేయకపోతే అప్పులను ఎలా తీర్చాలి.. తిరిగి పనులను ఎలా చేయాలంటూ మండలంలోని 19 గ్రామపంచాయతీల్లో అధికశాతం మహిళలే సర్పంచులుగా ఉన్నారని వారందరినీ ఇబ్బందులకు గురిచేయటం ప్రభుత్వానికి మంచి పద్ధతి కాదని అనటంతో సదరు ఎంపీటీసీ సభ్యుడు గత ప్రభుత్వంలో నేను చేసిన పనులను రికార్డు చేసినప్పటికీ బిల్లులు మంజూరు చేయలేదని చెప్పటం ఫలితంగా పార్టీల ప్రస్తావన వచ్చి వారి మధ్య కొద్దిసేపు వాగ్వివాదం చోటుచేసుకొని గందరగోళ పరిస్థితి నెలకొనగా ఎంపీపీ భోగాతి మురళీమోహనరెడ్డి, ఎంపీడీఓ తేజోష్ణ ఇరువర్గాల సభ్యులకు సర్దిచెప్పటంతో సమస్య సద్దుమనిగింది. బిల్లులను మంజూరు చేయవద్దని మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదని సర్పంచులు చేసిన పనులను పరిశీలించి ప్రధాన్యతను బట్టి బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమనాయుడు హామీ ఇచ్చారు. ఎంపీపీ భోగాతి మురళీమోహనరెడ్డి, ఎంపీడీఓ తేజోష్ణ మాట్లాడుతూ చేసిన పనులకు బిల్లులు మంజూరు అవుతామని సర్పంచులు ఆందోళన చెందవద్దని అందరూ కలిసికట్టుగా అభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. అనంతరం వివిద శాఖల అధికారులు తమ తమ శాఖలో జరిగిన జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూనే సభ్యులు లేవనెత్తిన సమస్యలకు సమాదానం ఇచ్చారు. ఈకార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



బొంబాయి రమేష్ నాయుడును సన్మానించి స్వీట్లు పంపిణీ చేస్తున్న వైకాపా కార్యకర్తలు

# వైసీపీ రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి పేరం స్వర్ణలతకు పరామర్శ

### వైసీపీ జిల్లా అధ్యక్ష/డు అనంత వెంకట్రామిరెడ్డి..

**యాడికి, అక్టోబర్ 3 :**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేరం స్వర్ణలతని వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, నార్పల సత్యనారాయణ రెడ్డి , వైస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెనపూస వెంకటరామిరెడ్డి పరామర్శించారు. హైదరాబాద్‌లో బ్రెయిన్ సర్జరీ చేయించుకుని తాడిపత్రి పట్టణంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేరం స్వర్ణలత ని శుక్రవారం కలిసి ఆరోగ్యంపై ఆరా తీశారు. త్వరగా 'కోలుకోవాలని ఆకాంక్షించారు.



పేరం స్వర్ణలతను పరామర్శిస్తున్న అనంత వెంకట్రామిరెడ్డి. నార్పల సత్యనారాయణ. వెన్నపూస

# అంగన్వాడీ సెక్టార్ సమావేశం

### సిడిపివో సాజిదా బేగం..

**యాడికి, అక్టోబర్ 3 :**
యాడికి మండలంలోని యాడికి. రాయలచెరువు గ్రామాలలో అంగన్వాడి సెక్టార్ సమావేశం నకు హాజరైన సిడిపివో సాజిదా బేగం. శుక్రవారం యాడికి ఎంపీటీవో సమావేశ భవనం నందు సూపర్వైజర్ విజయ్ కుమారి ఆధ్వర్యంలో అంగన్వాడి సెక్టార్ సమావేశం రాష్ట్రీయ పోషణ మాసవ కార్యక్రమం నిర్వహించారు ఈ సమావేశానికి సిడిపిఓ సాజిదా బేగం హాజరయ్యారు. రాయల్ చెరువు గ్రామంలోని నెంబర్ 7 అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్ శంషాద్ బేగం ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ మాసవ కార్యక్రమం సెక్టార్ సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ %వా%. సాజిదా బేగం హాజరైనారు సాజిదా బేగం మాట్లాడుతూ పోషణ మాసొస్తవాలలో భాగంగా కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ లో పురుషులు కూడా భాగస్వామ్యం కావాలని గర్భిణీలు. చిన్నారులకు సమయానికి సరైన పోషకాహారం శుభ్రత వంటి అలవాటు కుటుంబంలో ప్రోత్సహించడం కోసం తండ్రులు తమ బిడ్డలను సంరక్షించే లా ఆహారాన్ని తినిపించేలా ప్రోత్సహించాలి పెరుగుదల పర్యవేక్షణ లో భాగంగా అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు ఎత్తులు బరువులు ఎలా గుర్తించాలిచ కమ్యూనిటీ ఆధారిత తీవ్రమైన పోషకాహార లోపం నిర్వహణ ఆరోగ్యం మరియు విపోషకాహార విద్య సరైన తల్లిపాల పద్ధతులను ప్రోత్సహించడం మద్దతు పరిశుభ్రత పద్ధతులు%యూవీ, హీయూవీ% పిల్లలను ఆకలి పరీక్ష ద్వారా గుర్తించడానికి ఉపయోగించే ఒక నిర్ధారణ పద్ధతి టి హెచ్ ఆర్ బాలామృతంతో నిర్వహించబడుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ సాజిదా బేగం. సెక్టార్ సూపర్వైజర్ శంషాద్ బేగం. విజయ్ కుమారి. కోఆర్డినేటర్ పల్లవి అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు అందరూ హాజరైనారు.



రాయలచెరువులో సెక్టార్ సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ సాజిదా బేగం



కమ్యూనిటీ సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ సాజిదా బేగం. హాజరైన అంగన్వాడి సిబ్బంది



కొల్లాపూర్ యాత్రకు బయలుదేరనున్న భక్తులు


# నేడు కొల్లాపూర్ యాత్రకు బయలుదేరనున్న భక్తులు

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 3:**
మహారాష్ట్రలో ఉన్న కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం, అక్కడ జరిగే వివిధ కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం కొల్లాపూర్ యాత్ర నిర్వహిస్తున్నట్లు శ్రీ కొల్లాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దేవనూరు సుందరం విజయ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా దేవనూరు సుందరం విజయ్ కుమార్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలగా యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల ఆరవ తేదీ ప్రముఖ దత్తాత్రేయ క్షేత్రములుగా గుర్తింపు పొందిన నరసోబా వాడి, అవుదుమ్బర్ క్షేత్రములలో దత్తాత్రేయుడిని దర్శించుకొని, అక్కడ నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొంటామన్నారు. ఈనెల ఏడవ తేదీ ఆస్వయుజ మాస పౌర్ణమి రోజు కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో, కొల్హాపూర్ నగర వీధులలో భిక్షాటన, అమ్మవారి పల్లకి సేవ, భజన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 8వ తేదీ కొల్హాపూర్ నుండి బయలుదేరి, 9వ తేదీ అనంతపురం నగరానికి చేరుకుంటామన్నారు. హెచ్ఎల్‌సి కెనాల్ సమీపంలో గల శ్రీ కొల్లాపూర్ మహాలక్ష్మి ఆలయం నుండి దాదాపు 100 మంది వలి స్వామి భక్త బృందం ఈ యాత్రలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.



మూడవ రోడ్డు బాబా మందిరంలో పూజలు చేస్తున్న భక్తులు

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఘనంగా దసరా ఉత్సవాలు



వాసవి కన్యక పరమేశ్వరి దేవి

**యాడికి, అక్టోబర్ 3 :**
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం దసరా పండగను పురస్కరించుకొని అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాడికి శ్రీ కన్యక పరమేశ్వరి దేవి అమ్మవారు గురువారం పల్లకిలో సంత మార్కెట్లో ఉన్న జమ్మి చెట్టు చుట్టూ ప్రదక్షిణ చేశారు. అనంతరం ప్రత్యేక పూజ నిర్వహించారు. సాయంకాలం అమ్మవారిని వజ్రాల అలంకరణలతో బంగారు కిరీటం తో ప్రత్యేక అలంకరణతో ప్రత్యేక వాహనంలో గ్రామంలో ఊరేగించారు. శుక్రవారం ఊరేగింపు సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు కోలాటాలాడుతూ పాల్గొన్నారు. చిన్న పిల్లలు నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. చిన్నారులు రంగు నీళ్ల చెల్లుకుంటూ ఊరేగింపు కొనసాగించారు ఆర్యవైశ్య యువకులు బాణాసంచా పేల్చి పండుగను జయప్రదం చేశారు చివరి పూజా కార్యక్రమం వసంతోత్సవం అనంతరం ఆర్యవైశు ్యలందరికీ అన్నప్రసాదం పంపిణీ చేశారు. రాత్రికి పవళింపు సేవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పవళింపు సేవా కార్యక్రమంతో శుక్రవారం బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు.




అమ్మవారికి వజ్రాలు, బంగారు కిరీటంతో ప్రత్యేక అలంకరణ. అమ్మవారి శయనోత్సవం



అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు. అమ్మవారి ఊరేగింపులో రంగు నీళ్ల చల్లుకుంటున్న చిన్నారులు. సంత మార్కెట్లో జమ్మి చెట్టు వద్ద వాసవి కన్యక పరమేశ్వరి దేవి అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# భక్తిశ్రద్ధలతో సాయినాథుని పుణ్యతిథి

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 3 :**
శ్రీ షిరిడి సాయిబాబా పుణ్యతిథిని నగరంలోని బాబా మందిరాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . బాబా సమాధి చెంది నేటికి 107 సంవత్సరాలు అయిన సందర్భంగా నగరంలోని 3వరోడ్డు శ్రీ షిరిడి సాయి మందిరంలో ప్రత్యేక పారాయణం మరియు భక్తాదులచేత 107 జ్యోతులను వెలిగించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు భక్తాదులు పాల్గొన్నారు. వేమన టెలిఫోన్ భవన్ వద్ద ఉన్న బాబా మందిరంలో ఉదయం బాబాకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భక్తులు బాబా పాదాలను స్పర్శించి తన్మయత్వం నొందారు. సాయంత్రం పల్లకి సేవ శేష హారతి తో కార్యక్రమాన్ని ముగించారు. రామచంద్ర నగర్ లోని బాబా మందిరంలో ఉదయం పూజలు నిర్వహించి జ్యోతులను వెలిగించారు..



బాబా పాదాలను తాకుతున్న భక్తులు

# హిందువుల అభ్యున్నతికి నిరంతర కృషి

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ప్రస్థానం.. ఘనంగా విజయదశమి వేడుకలు.. ఆకట్టుకున్న స్వయం సేవకుల పథసంచలన్..

**బత్తలపల్లి, అక్టోబర్ 2:**
ఆర్ఎస్ఎస్ నా తల్లి వందనం వందేమాతరం అని తమ నిబద్ధతను పలువురు వక్తలు చాటారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది సంవత్సర ప్రవేశాన్ని పురస్కరించుకుని బత్తలపల్లి మండల కేంద్రంలో విజయదశమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆర్కే ఫంక్షన్ హాల్‌లో గురువారం (విజయదశమి పర్వదినం) జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ క్రమశిక్షణ, దేశ సేవ స్ఫూర్తిని చాటి చెప్పాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారకర్త కిషోర్ జి, సమరసత ఫౌండేషన్ ప్రచారకర్త కూరే. నారాయణస్వామి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు, ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు నిర్దిష్టమైన యూనిఫామ్ (గణవేశ) ధరించి క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో ముందుగా గురుపూజ, ఆయుధ పూజ నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులు ఆర్ఎస్ఎస్ వందేళ్ల చారిత్రక ప్రస్థానాన్ని, హిందూ సమాజం, దేశానికి చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. ఆర్ఎస్ఎస్ నా తల్లి వందనం వందేమాతరం అని పేర్కొంటూ 100 ఏళ్ల చారిత్రక ప్రయాణం వ్యవస్థాపన నుండి శతాబ్ది వరకు ఆర్ఎస్ఎస్ 1925లో విజయదశమి పవిత్ర దినాన డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్‌చే మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో స్థాపించబడిందన్నారు..ఆ రోజుల్లో దేశంలో నెలకొన్న సామాజిక, రాజకీయ పరిస్థితులు, హిందువులలో ఐక్యత లోపించడం వంటి అంశాలను గమనించిన డాక్టర్ హెడ్గేవార్... హిందూ ధర్మాన్ని, సంస్కృతిని పరిరక్షించి, సమాజాన్ని సంఘటితం చేయాలనే ఉన్నత లక్ష్యంతో ఈ సంస్థకు అంకురార్పణ చేశారు. క్రమశిక్షణ, ఐక్యత,జాతీయ భావాన్ని పెంచడం ద్వారా 'హిందూ సమాజాన్ని శక్తిమంతం చేయడమే' ఆర్ఎస్ఎస్ ప్రధాన ఉద్దేశం అని, ప్రారంభంలో చిన్న శాఖగా మొదలైన ఆర్ఎస్ఎస్, నేడు విద్య, ఆరోగ్యం, సామాజిక సేవ, విపత్తు సహాయం వంటి అనేక రంగాల్లో అనుబంధ సంస్థలతో ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థల్లో ఒకటిగా ఎదిగిందన్నారు. దేశంలో తుఫానులు, వరదలు, భూకంపాలు వంటి ఏ విపత్తు సంభవించినా, ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు ముందుండి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక సంప్రదాయంగా మారిందని, కులమత భేదాలను విస్మరించి, హిందువులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఆర్ఎస్ఎస్ కృషి అపారమైనదని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను కాపాడుకోవడంలో స్వయంసేవకుల పాత్ర ముఖ్యమైందన్నారు. బత్తలపల్లిలో జరిగిన ఈ విజయదశమి ఉత్సవాలు, ఆర్ఎస్ఎస్ శతాబ్ది ప్రయాణంలో క్రమశిక్షణ, సేవ, హిందూ ఐక్యత యొక్క ప్రాముఖ్యతను మరోసారి చాటిచెప్పాయి. రాబోయే దశాబ్దాలలో కూడా దేశాభివృద్ధికి, హిందూ సమాజ అభ్యున్నతికి ఆర్ఎస్ఎస్ తన సేవలను కొనసాగిస్తుందని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు కొమ్మినేని వెంకటేష్, ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షులు షరాబ్ యోగానంద ఆచారి, సమరసత ఫౌండేషన్ మండల అధ్యక్షులు సాకే గోపాల్, ఆర్ఎస్ఎస్ సభ్యులు ఈడుగ కాశప్ప, ఓంకార్ చెప్పా ఈశ్వర్ చంద్ర ప్రసాద్ శివప్రసాద్ రామంజి సతీష్ గురు స్వామి రామంజి, ఉజ్జినప్ప, నారాయణస్వామి అయ్యప్ప,సంఘాల సూరి, నాగేంద్ర, డాక్టర్ కిషోర్, పామాల రమేష్ నారాయణ, సాకే కిరణ్, ముసలప్ప, మల్లికార్జున, నెట్టెం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.


విజయదశమి ఉత్సవాల్లో పాల్గొన్న స్వయం సేవకులు


బత్తలపల్లిలో పథసంచలన్ నిర్వహిస్తున్న స్వయంసేవకులు


హజరత్ ఖ్వాజా భంగేష్ మహమ్మద్ అష్రఫ్ అలీ సాహెబ్

## నేడు కదిరిలో గ్యార్మి షరీఫ్ ఫాతేహా

**కదిరి, అక్టోబర్ 3:**
కదిరి పట్టణంలోని అడపాల వీధి ఖుబా మజీద్ వెనక వీధిలో శనివారం జరుగు గ్యార్మీ షరీఫ్ ఫాతేహాకు హిందూ, ముస్లిం సోదరి సోదరీమణులు తరలిరావాలని హజరత్ ఖ్వాజా భంగేష్ మహమ్మద్ అష్రఫ్ అలీ సాహెబ్ పిలుపునిచ్చారు. సాయంత్రం 6 గంటల నుండి 7:30 గంటల వరకు సాహెబ్ వారి ఆస్థానంలో గ్యార్మీ షరీఫ్ ఫాతిహా గౌసే ఆజం దస్తగిర్ స్వామి పేరు మీదుగా ప్రార్థనలు నిర్వహిస్తామన్నారు. అనంతరం భక్తదులకు స్వామివారి ప్రసాదం పేరిట భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్టు సాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హిందూ, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రార్థనలు చేసిన అనంతరం తప్పకుండా ప్రసాదాన్ని తీసుకోవాలని సాహెబ్ హజ్రత్ ఖ్వాజ భంగేష్ మహమ్మద్ అర్బాజ్ పేర్కొన్నారు.


దేవాలయ అభివృద్ధికి లక్ష రూపాయలను కమిటీ సభ్యులకు అందజేస్తున్న హాలకూరు కాంతరాజు

## దేవాలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం

*బిసి సెల్ ఉపాధ్యక్షులు హాలుకూరు కాంతరాజు..*

**రోళ్ల, అక్టోబర్ 3:**
మండలం లోని జీరిగేపల్లి అమ్మాజీ దేవత ఆలయ నిర్మాణానికి శుక్రవారం వైకాపా రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు దేవస్థానం అభివృద్ధికి 1,00,001 ఒక లక్ష రూపాయలు విరాళం తనవంతు సహాయంగా అందజేశారు.జీరిగేపల్లి గ్రామం లో జరుగుతున్నా అమ్మాజీ జాతర సందర్భంగా వైసిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు హాలకూరు కాంతరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా అయన దేవస్థానం అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు హాలకూరు కాంతరాజును దుశ్శలువతో సన్మానించి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆలయకమిటి వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు హలుకూరు కాంతరాజు అభిమానులు గుడిబండ మండల కన్వీనర్ డి.ఎల్. యంజారే గౌడ్, దొక్కలపల్లి సర్పంచ్ నటరాజు, రామక్రిష్ణ రెడ్డి, కోడిపల్లి కామరాజు, అవినకుంట రంగనాథ్, రామనహల్లి మంజు, బంద్రేపల్లె జగన్, మహేష్ పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్ల సేవ విజయవంతం చేయండి

*టిడిపి మండలకన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి..*

**అమరాపురం, అక్టోబర్ 3:**
మడకశిర పట్టణములో ఆటో ర్యాలీ ఈనెల 4.శనివారం ఉదయం 10 గంటలకు ఆటో డ్రైవర్ల సేవ నిర్వహించనున్నట్లు అమరాపురం మండల్ కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి పేర్కొన్నారు.



ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండలములోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ,సింగల్ విండో అధ్యక్షులు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్చార్జులు అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు అందరూ తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరారు.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై గోపి

## గ్రామ ప్రజలకు అవగాహన

ఎస్సై గోపి..

**తనకల్లు అక్టోబర్ 3:**
తనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని పడమటవారిపల్లి గ్రామం (చీకటిమనుపల్లి)ని దసరా రోజు ఎస్సై గోపి సందర్శించారు. గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. రోడ్డు భద్రత, సైబర్ సెక్యూరిటీ, మహిళలు పిల్లలపై జరిగే నేరాల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలలో చట్టపరమైన అవగాహన పెంచుకోవడంతో పాటు సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం అందరూ పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన తెలిపారు.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై గోపి

# రైతన్నలకు అనుకూలంగా జీఎస్టీ సంస్కరణలు

**జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్..**

**నల్లమాడ, అక్టోబర్ 3:**
జిఎస్టి సంస్కరణలు రైతన్నలకు అనుకూలంగా మారాయని శ్రీ సత్య సాయి జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బడవాండ్లపల్లి గ్రామ పరిసరాల్లో ఉన్న పొలాలను రైతులతో కలిసి జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి అనే రైతుకు చెందిన వరి పొలంలో డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారి చేయించి డెమో చూపించారు. అదేవిధంగా పంటల్లో అధిక దిగుబడుల సాధన కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. దేశ ప్రధాని మోడీ చేసిన జీఎస్టీ సంస్కరణల కారణంగా రైతన్నలకు ఆధునిక వ్యవసాయ పనిముట్ల ధరల తగ్గాయి అన్నారు. ట్రాక్టర్, నాగళ్ళు, మడకలు, తుంపర, బిందు సేద్య పరికరాలు ఇతర వ్యవసాయ పనిముట్లు ధరలు తగ్గాయి అన్నారు. రైతులు సాగు చేసే పంటల్లో చీడ పీడల నివారణ, అధిక దిగుబడుల కోసం పూర్తి స్థాయిలో రసాయన ఎరువుల వైపు చూడకుండా సేంద్రియ ఎరువులను కూడా వినియోగించాలన్నారు. దానివల్ల పెట్టుబడులు తక్కువ కావడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. పంటలు సాగుచేసిన ప్రతి రైతు ఈనెల 15వ తేదీ లోపు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ వ్యవసాయ అధికారి సనావుల్లా, మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్, రైతు సేవ కేంద్రం సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.


డ్రోన్‌తో మందుల పిచికారి డెమో నిర్వహిస్తున్న దృశ్యం


జీఎస్టీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

## ఉపాధి హామీ గ్రామ సభ

**రొళ్ల, అక్టోబర్ 3:**
మండలంలోని హొట్టేబెట్ట, రొళ్ల గ్రామ సచివాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన గ్రామీణ ఉపాధి హామీ పథకం 2026-27 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన పనులను గుర్తించి ప్రణాళికను రూపొందించడానికి గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సింగల్ విండో అధ్యక్షులు దాసి రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఉపాధి హామీ పథకం ద్వారా పనులు సద్వినియోగం చేసుకొని గ్రామాలలో వలస కూలీలను నివారించారని కోరారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఈరన్న ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ,యువ నాయకులు యోగానంద్, శీనప్ప,పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర,బాలరాజు, రవికుమార్ పంచాయతీ కార్యదర్శి పరమేష్,ఈ సి వెంకటేశులు, టెక్నికల్ అసిస్టెంట్ లు స్వాతి, నగేష్,తదితరులు పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న మండల పార్టీ కన్వీనర్ జీకే ఈరన్న



హొట్టేబెట్టా సచివాలయంలో గ్రామసభ నిర్వహించిన అధికారులు


రోడ్డు భద్రత నిబంధనలపై వాహన దారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై గోపి

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ గోపి

**తనకల్లు, అక్టోబర్ 4:**
తనకల్లు మండల పరిధిలోని మబ్బువారిపల్లి క్రాస్ వద్ద కొక్కంటి అమడగూరు రహదారిపై ఎస్సై గోపి వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై ఈ-చలాన్లు విధించారు. వాహనదారులకు హెల్మెట్ ధరించడం వాటి ప్రాముఖ్యత రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజల భద్రత కోసం ఇలాంటి తనిఖీలు అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**అమరాపురం, అక్టోబర్ 3 :**
అమరాపురం మండలం హలకూరు పంచాయతీ ఉదుగూరు రోడ్డులో ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు కాచి కుంట గ్రామానికి చెందిన హనుమంతరాయ (55) కూలీలకు భోజనాలు తేవడానికి అమరాపురానికి వెళ్లి ద్విచక్ర వాహనంలో తిరిగి వస్తుండగా ఉదుగురు సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మృతుడి బంధువుల రోదన పలువురిని కలత చెందే విధంగా చేసింది. మృతుడి ని పోస్టుమార్టం నిమిత్తం మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. మృతుడి భార్య భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు అమరాపురం ఎస్సై ఇషాక్ బాషా తెలిపారు.



## ఆర్డిటికి ఎఫ్సిఆర్ఏ రెన్యూవల్ చేయాలని మోకాళ్లపై నిరసన

**బత్తలపల్లి, అక్టోబర్ 3:**
ఆర్డీటి ఎఫ్సిఆర్ఏ రెన్యూవల్ చేయాలని కోరుతూ సమాచార హక్కు ప్రజా చైతన్య వేదిక సంస్థ ఆధ్వర్యంలో మోకాళ్లపై కూర్చోని నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్ వద్ద శుక్రవారం వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు ప్రజా చైతన్య వేధిక సంస్థ మండల వైస్ ప్రెసిడెంట్ మాతంగి కాటమయ్య మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎనలేనటువంటి సేవలు అందిస్తున్న ఆర్డీటి సంస్థకు ఎఫ్సిఆర్ఎను వెంటనే రెన్యూవల్ చేయాలన్నారు. నిరుపేద బడుగు బలహీన పేద ప్రజలకు, విద్యార్ధినీ విద్యార్థులకు విద్యా. వైద్య, మహిళా అభివృద్ధి. మానసిక వికలాంగుల అభివృద్ధి కొరకు ఆర్జీటి సంస్థ అనేక కార్యక్రమాల ద్వారా వారిని ముందుకు నడిపిస్తోందన్నారు. ఇలాంటి ఆర్డీటి సంస్థకు నిధులు కొరత ఏర్పడడం చాలా బాధకరమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద ప్రజలు వారికంటూ ఒక గౌరవం, విలువ వచ్చాయన్నారు. అందుకు కారణం ఆర్డీటి సంస్థ అన్నారు. ఇలాంటి ఆర్డీటి సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఎఫ్సిఆర్ఏ రెన్యూవల్ విషయంలో చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు ప్రణా చైతన్య వేదిక సంస్థ సభ్యులు శంకర్, లక్ష్మీనారాయణ, బత్తలపల్లి మండల యూత్ హేమంత్, పవన్, కళ్యాణ్, గిరీష్ కుమార్, అజయ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఫెర్రర్ ఘాటు వద్ద మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్డీఐ సభ్యులు

# గాంధీ జయంతిన 'డ్రై డే' అమలేదీ..

## ప్రకటనలకే పరిమితమైన ప్రభుత్వ ఆదర్శాలు.. నైతికత మంటగలిసిందా.. మద్యం మత్తులో తూగిన యువత.. చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు..

**బత్తలపల్లి, అక్టోబర్ 3:**
దేశమంతా మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన్ను స్మరించుకుంటున్న వేళ, గాంధీజీ ఆశయాలైన మద్యపాన నిషేధానికి అధికారులు, ప్రభుత్వ ప్రకటనలు కట్టుబడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్టోబర్ 2న 'డ్రై డే'గా ప్రకటించి, మద్యం అమ్మకాలు నిషేధించినప్పటికీ, చాలా చోట్ల ఈ నిబంధనలు గాలికొదిలేశారు. అధికారులు నిద్రమత్తులో ఉండగా, యువత బహిరంగంగా మద్యం సేవించడం, విచ్చలవిడిగా అమ్మకాలు జరగడం జాతిపితకు చేసిన అవమానంగా ప్రజలు భావిస్తున్నారు.నిబంధనలు ఉల్లంఘన, నిమ్మకు నీరెత్తిన యంత్రాంగం గాంధీ జయంతి రోజున మద్యం దుకాణాలన్నీ మూసివేయాలని, ఎక్కడా అమ్మకాలు జరపరాదని ప్రభుత్వ ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నాయి. అయితే, గ్రామాల్లోని పలు ప్రాంతాల్లోని బెల్టు షాపులు, అలాగే లైసెన్స్ లేని అక్రమ మద్యం అమ్మకాలు యథేచ్ఛగా సాగాయి. షాపులు తెరవకపోయినా, ముందుగానే స్టాక్ తీసుకెళ్లిన యువత రహస్యంగా మద్యం సేవించడం, బహిరంగ ప్రదేశాల్లో మత్తులో తూగడం కనిపించింది. కేవలం అలంకారప్రాయమైన ప్రకటనలకే పరిమితమై, క్షేత్రస్థాయిలో ఈ నిషేధాన్ని అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు ఉన్నప్పటికీ, వాటిని అమలు చేసే చిత్తశుద్ధి అధికారుల్లో కొరవడింది. పండుగ వాతావరణం, లేదా సరదా పేరుతో నిబంధనలు బేఖాతరు చేసిన యువతను కట్టడి చేసే ప్రయత్నాలు జరగలేదు.గాంధీజీ జయంతిని ప్రతి ఒక్కరూ నైతికతతో, నిజాయితీతో జరుపుకోవాలి. ఆయన ఆశించిన మద్యపాన నిషేధం ఈ రోజున కనీసం ఒక్క రోజు పాటించకపోవడం అత్యంత విచారకరం. 'డ్రై డే'ను అమలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం, వారి ఉదాసీన వైఖరి స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం ప్రకటనలకే పరిమితమై, ఆచరణలో విఫలమైన ప్రభుత్వ తీరుపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'డ్రై డే' కేవలం రికార్డుల్లో కాకుండా, వాస్తవంలో కనిపించాలి. విచ్చలవిడి మద్యం అమ్మకాలకు అడ్డుకట్ట వేయాలి. ఇలాంటి ముఖ్యమైన రోజుల్లోనైనా ప్రభుత్వం ఆదర్శాలను ఆచరణలో చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే, గాంధీ జయంతి వేడుకలు కేవలం అధికారిక తంతుకు, ప్రకటనలకే పరిమితమై, దేశ భవిష్యత్తుకు ఆయువుపట్టుగా నిలవాల్సిన యువత నైతిక విలువలను కోల్పోయే ప్రమాదం ఉంది.


బత్తలపల్లి కూడలిలో మద్యం మత్తులో పడి ఉన్న యువకుడు (ఉదయం 11 గంటలకే)



సమావేశంలో మాట్లాడుతున్న
కౌతాళం సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

**కౌతాళం, అక్టోబర్ 3:**
కౌతాళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత - ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు చిన్న నాటి నుండే పర్యావరణంపై అవగాహన కల్పించడం ద్వారా ప్లాస్టిక్‌ని సమర్థవంతంగా నివారించవచ్చులియూజ్డ్ ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యవరణానికి కలిగే నష్టాన్ని వివరించి ఈ తరం ప్రజలు చేస్తున్న పొరపాట్లు రాబోయే తరాలకు నష్టాన్ని కలిగించరాదని చెత్తతో భూమి, వాయువు,జలాలు కాలుష్యం కాకుండా మనమందరం పర్యావరణాన్ని కాపాడుకోవాలని నేటి విద్యార్థులు చైతన్యంతో భవితరాలకు మంచి పర్యవరణాన్ని అందించాలని, ప్రకృతిని ప్రేమించే వారిగా ప్రతిఒక్కరూ ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు ,టిడిపి కౌతాళం టౌన్ అధ్యక్షులు డాక్టర్ రాజానంద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి , నరసప్ప ఉపాధ్యాయులు తదితరులులిపాల్గొన్నారు



కౌతాళం సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు
సన్మానిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి

# గ్రామీణ క్రీడలు సోదరభావాన్ని పెంపొందిస్తాయి

### జిల్లాస్థాయి కబడ్డీ పోటీల విజేత జగ్గాపురం జట్టు.. రన్నరప్‌గా నిలిచిన ఆస్పరి జట్టు.. మూడవ స్థానంలో ఆదోని జట్టు..

**పెద్దకడబూరు, అక్టోబర్ 3 :**
మహాత్మాగాంధీ, షాహిద్ భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని పెద్దకడబూరు గ్రామంలోని జెడ్పీ పాఠశాల క్రీడా మైదానంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు జరిగాయి. కబడ్డీ పోటీలలో వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 20 జట్లు పాల్గొన్నాయి. జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో జగ్గాపురం జట్టు విజేతగా నిలువగా ఆస్పరి జట్టు రన్నరప్ గా నిలిచింది. ఆదోని జట్టు మూడవ స్థానంలో సరిపెట్టుకుంది. శుక్రవారం జగ్గాపురం, ఆస్పరి జట్ల ఫైనల్ మ్యాచ్ హెూరాహెూరీగా జరిగింది.



విజేతగా నిలిచిన జగ్గాపురం జట్టుకు రూ. 20 వేలు అందజేస్తున్న డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల రామన్న



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఈవో శ్యామ్యూల్ పాల్, మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల రామన్న

రసవత్తరంగా సాగిన ఫైనల్ పోరులో జగ్గాపురం జట్టు టోర్నమెంట్ విజేతగా నిలిచింది. కబడ్డీ టోర్నమెంట్ రెఫర్లుగా ఎరిగేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గుమ్మల రాము, వ్యాయామ ఉపాధ్యాయులు బొగ్గుల కోడిగుడ్ల నికోలస్, దుబ్బన్న వ్యవహరించారు. జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో విజేతగా నిలిచిన జగ్గాపురం జట్టుకు డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల రామన్న రూ. 20 వేలు నగదును అందజేశారు. రన్నరప్ గా నిలిచిన ఆస్పరి జట్టుకు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు తరుపున వైసీపీ నాయకులు వలెప్ప రూ. 10 వేలు నగదును అందజేశారు. మూడవ స్థానంలో నిలిచిన ఆదోని జట్టుకు కేవీపీఎస్ మండల కార్యదర్శి దేవదాసు, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి రాజు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విల్సన్ రూ. 5 వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల రామన్న మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు వ్యక్తుల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని స్పష్టం చేశారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని అలవరచుకోవాలని హితవు పలికారు. యువత షాహిద్ భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని హితవు పలికారు.



హెూరాహెూరీగా జరుగుతున్న ఫైనల్ మ్యాచ్

ఆంగ్లేయులకు భగత్ సింగ్ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో సింహస్వప్నంగా నిలిచారని ప్రశంసించారు. భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

***జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన డీఈవో..***

అంతకు ముందు మహాత్మాగాంధీ, షాహిద్ భగత్ సింగ్ జయంతీల సందర్భంగా డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దకడబూరులో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను జిల్లా విద్యాధికారి శామ్యూల్ పాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు పోటీలలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. పోటీల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కోరారు. అనంతరం మైదానంలో క్రీడాకారులతో డీఈవో శ్యామ్యూల్ పాల్ కబడ్డీ ఆడుతూ అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, డీవైఎఫ్ఐ నాయకులు నరశింహులు, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు కళ్యాణ్, మేషేక్, సతీష్, శంకర్, పవన్, దావీదు, వినోద్, దివాకర్, కర్ణ తదితరులు పాల్గొన్నారు.



రన్నరప్‌గా నిలిచిన ఆస్పరి జట్టుకు రూ. 10 వేలు అందజేస్తున్న వైసీపీ నేత వలెప్ప
మూడవ స్థానంలో నిలిచిన ఆదోని జట్టుకు రూ. 5 వేలు అందజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

# ముగిసిన బీవీ స్మారక క్రికెట్ టోర్నమెంట్

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 3:**
ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించినటువంటి బీవీ స్మారక క్రికెట్ టోర్నమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ముగిసింది. మొదట, ద్వితీయ బహుమతులు అందించారు. మొదటి బహుమతిగా రూ. 30,016 ఎమ్మిగనూరు -11, రెండవ బహుమతి రూ. 20,016, గోనెగండ్ల పవర్ హిట్టర్స్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు ఐరన్ బండ బాష, ఆల్వాల సర్పంచ్ బాషని అభినందించారు. కార్యక్రమం ఆర్గనైజర్ టిఎన్ఎస్ఎఫ్ రమేష్, జిలాని బాష, రాంపురం రఫీక్, ఐటిడిపి రవిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే ఇంకా నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మలయ్య, మండల కన్వీనర్ తిరుపతయ్య, మండల ప్రధాన కార్యదర్శి రమణ చౌదరి, టౌన్ అధ్యక్షులు రహమతుల్లా, %ఓజూష్ట్ర% చైర్మన్ రాంపురం రంజాన్, మాజీ మండల అధ్యక్షులు నజీర్ సాహెబ్, కైరవాడి సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, బందె నవాజ్, మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు, సొగనూరు జగదీశ్, సందీప్ నాయుడు, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు



భారీ వర్షాలకు కోతకుగురైన పొలాలకు వెళ్లే రహదారి. భారీ వర్షాలకు కోత గురైన రోడ్డును పరిశీలిస్తున్న రైతులు.

# భారీ వర్షాలకు తెగిపోయిన రహదారి

### పొలాలకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్న రైతులు..

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 3 :**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్దకడబూరు గ్రామ శివారుల్లో శ్రీ పెద్ద లక్ష్మమ్మ అవ్వ చెరువు సమీపంలో ఉన్న వంకకు భారీగా వరద రావడంతో పొలాలకు వెళ్లే రహదారి కొట్టుకొని పోయింది. పొలాలకు వెళ్లే ప్రధాన రోడ్డు భారీగా కోతకు గురికావడంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు వెంబడి దాదాపు 350 మంది రైతులు తమ పొలాలకు వెళుతూ వస్తూ ఉంటారు. అలాగే పెద్దకడబూరు నుంచి మల్కాపురం గ్రామానికి ప్రజలు ఈ రహదారిపై రాకపోకల జరుగుతాయి. కోత గురైన రోడ్డును శుక్రవారం రైతులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ముక్కరన్న, మల్లికార్జున, నరసింహులు, దావీదు, గజ్జన్న, నాగేంద్ర వీరనాగప్ప మాట్లాడుతూ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కోతకు గురైన రహదారిని తక్షణమే మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ రోడ్డు వెంబడి వందలాది మంది రైతులు పోలాలకు వెళ్తుంటారని, అలాగే మల్కాపురం గ్రామానికి వెళ్తుంటారని వారు గుర్తు చేశారు. మరి ముఖ్యంగా రైతులు మందులు, ఎరువులను పొలాలకు తీసుకెళ్ళేందుకు అలాగే పంటను ఇంటికి తెచ్చుకొనందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు చేయించాలని ఇన్ చార్జ్ ఎంపీడీవో జయరాముడుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతులు మల్లికార్జున, ముక్కరన్న
కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీవో జయరాముడుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# పోషణ మాసోత్సవం బైక్ ర్యాలీ

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 3:**
పిల్లల పోషణలో తల్లిదండ్రుల సహకారం అవసరం అని ఐసిడిసి ప్రాజెక్టు అధికారి సఫారిన్నిసా బేగం తెలిపారు. పోషణ మాసోత్సవంలో భాగంగా పిల్లల తండ్రులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిసి ప్రాజెక్టు అధికారి సఫారిన్నిసా బేగం మాట్లాడుతూ పోషణలో అమ్మతో పాటు నాన్న సహకారం, ప్రేమ అవసరం అన్నారు. ఆహారం అందించడమే కాదు ఆరోగ్యం కాపాడటం, ఆరోగ్యాకరమైన వాతావరణాన్ని కల్పించడం తండ్రి బాధ్యత అని చెప్పారు. తల్లులతో పిల్లల ఆరోగ్యం పౌష్టికహారం గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం సూపర్ వైజర్ నాగలక్ష్మి పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



పిల్లల ఆరోగ్యం పౌష్టికహారం గురించి తల్లులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం. ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

# జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

### ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి..

**పెద్దకడబూరు, అక్టోబర్ 3 :**
మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ కార్యనిర్వాహక మండల సభ్యులు సీతారామిరెడ్డిని శుక్రవారం రాంపురం గ్రామంలో పెద్దకడబూరు మండల వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, బూత్ కమిటీ తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘురామ్, వైసీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి శివరామరెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న, వైసీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచులు రామాంజనేయులు, చంద్రశేఖర్ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ కార్యనిర్వాహక మండల సభ్యులు సీతారామిరెడ్డి, పురుషోత్తం రెడ్డిలను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2029లో వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడానికి సైనికుల్లా పని చేయాలని హితవు పలికారు. పెద్దకడబూరు మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి పూర్వ వైభవం తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వీఆర్వో రామలింగారెడ్డి, వైసీపీ నాయకులు జాము మూకయ్య, గజేంద్రరెడ్డి, విజయేంద్రరెడ్డి, జాము వీరేష్, బ్రహ్మయ్య ఆచారి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సోదరులను సన్మానిస్తున్న
పెద్దకడబూరు మండల వైసీపీ నాయకులు



ఎమ్మెల్యే సోదరులకు శాలువా కప్పి సన్మానించిన వైసీపీ కార్యనిర్వాహక మండల సభ్యులు పురుషోత్తం రెడ్డి
ఎమ్మెల్యేను కలిసిన పెద్దకడబూరు వైసీపీ నేతలు



ఆర్ఎంపి క్లినిక్ సీజ్ చేసిన అధికారులు

# నిబంధనలు పాటించని ఆర్.ఎం.పి క్లినిక్ సీజ్

**దువ్వూరు, అక్టోబర్ 3:**
దువ్వూరు మండలం గుడిపాడులో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పి. రామమోహన్ ఆర్.ఎం.పి. క్లినిక్‌ను డాక్టర్ హేచ్. సురేష్ బాబు ఆధ్వర్యంలో తనిఖీ చేసి సీజ్ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో ఈ క్లినిక్‌లలో పరిమితికి మించి వైద్యం రోగులకు చికిత్స అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ తనిఖీల్లో భాగంగా, అధికారులు క్లినిక్‌లో వాడిన యాంటిబయాటిక్స్, సెలైన్ బాటిల్స్‌తో పాటు సెలైన్ పెట్టు టకు మంచాలు మరియు ఆక్సిజన్ సిలిండర్ తో పాటు పిల్లలకు నెబులైజర్ పెట్టడం , వాడిన వైద్య సామాగ్రిని కనుగొన్నారు. ఇది ఆర్.ఎం.పి.లు తమ పరిమితులకు మించి రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని స్పష్టం చేస్తోంది. సరైన అర్హతలు, అనుమతులు లేకుండా ఇలాంటి వైద్యం చేయడం రోగుల ఆరోగ్యానికి ప్రమాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.హెచ్.ఇ.ఓ. పి. రాజగోపాల్, చంద్రమౌళి, ప్రభాకర్ మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. నిబంధనలు ఉల్లంఘించే క్లినిక్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి

# వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఆకేపాటి

**నందలూరు, అక్టోబర్ 3:**
మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రుల సందర్భంగా గురువారం రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆకేపాటి నిఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకేపాటి మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖశాంతులతో, ఆ వాసవి మాత ఆశీస్సులతో ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, వైస్ ఎంపీపీ అనుదీప్ జయసింహ, మహిళా మండలి అధ్యక్షురాలు పల్లె మాధవి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి, బూసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కశిరెడ్డి గంగిరెడ్డి, కశిరెడ్డి నరసింహ రెడ్డి, ఆనాల మధు యాదవ్, పాటూరు చంద్ర, మాబాష, గోల్డ్ మస్తాన్, నవాబ్ భాష, మధు రాజు, పనతల గంగయ్య, విజేయుడు, పుత్త శంకర, స్వామియేలుమలై, ఎముక దుర్గయ్య, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు మాకం వెంకట కుమార్, మేడా వెంకట కుమార్, తిరుపతి గెలివి మల్లికార్జున శెట్టి, మేడ సత్యం, ఎంబలూరు ప్రదీప్ కుమార్, గెలివి శంకర, సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

*కడప జిల్లా.స్ట్రగుల్ కమిటీ యు ఈ ఈ యు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.నాయబ్ రసూల్ ..*


**దువ్వూరు, అక్టోబర్ 3:**
కాంట్రాక్ట్ కార్మికుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 5వ తేదీ విజయవాడలో జరిగే విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కడప జిల్లా.స్ట్రగుల్ కమిటీ ( యుఈఈయు) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.నాయబ్ రసూల్ తెలిపారు. శుక్రవారం దువ్వూరు మండలం జిల్లెల్ల సబ్ స్టేషన్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణలో భాగంగా కాంట్రాక్ట్ కార్మికులు వ్యవస్థను తీసుకొచ్చి, ఇప్పటికీ 27 వేల మందికి పైగా కార్మికుల్ని రెగ్యులర్ చెయ్యకుండా రెగ్యులర్ ఉద్యోగికి ఇచ్చే జీతంలో 5వ వంతు ఇస్తూ వారి శ్రమని, హక్కులను దోచుకుంటున్నారని. దశాబ్దాలుగా పోరాడుతున్న విద్యుత్ యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోవటం లేదని. ఆ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుల్ని సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు కూడా వారికి రావాల్సిన డిఎలు ఇవ్వలేదనీ, పాత పెన్షన్ ఇవ్వాలని. జెఎల్ఎం 2 లకు ఏపీఎస్ఇబి సర్వీసు రూల్స్ను వర్తింపచేసి వారికి న్యాయం చేయాలని. చాలా కాలం తరువాత విద్యుత్ సంస్థలో అన్ని సంఘాలు ఆందోళనా కార్యక్రమాలు ప్రారంభించారనీ. ఈ పోరాట కార్యక్రమాలను బలోపేతం చేయటానికి అన్ని విద్యుత్ సంఘాలు, కార్మికసంఘాలతో జరిగే ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయవల్సిందిగా కోరుతున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా.స్ట్రగుల్ కమిటీ యు ఈ ఈ యు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.నాయబ్ రసూల్, యు ఈ ఈ యు కడప జిల్లా అధ్యక్షులు బి. ఎన్.నాగసుబ్బయ్య, మైదుకూరు డివిజన్ నాయకులు జి నరసింహులు, ఎస్ శివ, పి శివశంకర్, టి వినోద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కడప జిల్లా స్ట్రగుల్ కమిటీ యు. ఈఈయు నాయకులు

# హంస వాహనపై వాసవీ మాత తొట్టి మెరవణి

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 3:**
స్థానిక మెయిన్ బజార్‌లోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో దేవీశరన్నవరాత్రి వేడుకల సందర్భంగా గురువారం అర్ధరాత్రి విజయలక్ష్మీదేవి రూపంలో అమ్మవారు గ్రామోత్సవం (తొట్టిమెరవణి) కన్నుల పండువగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ మూర్తిని గజమాలలతో, ఆభరణాలతో అలంకరించి శ్రీచక్రం ఉన్న పంచలోహ హంస వాహన రథంపై ఆశీనులను చేసి పురవీధులలో వాసవీ నామస్మరణ మధ్య అట్టహాసంగా ఊరేగించారు. ఈ రథం పురవీధుల్లో తిరగడం వల్ల అశుభాలు తొలగి మంచి జరుగుతుందన్ని భక్తుల విశ్వాసం. అమ్మవారిశాల నుంచి ప్రారంభమైన తొట్టిమెరవణి బంగారు అంగళ్లవీధి, పప్పుల బజార్ మీదుగా పుట్టపర్తి సర్కిల్కు చేరుకుంది. అనంతరం నుంచి శివాలయం ఎదురుగా మార్కెట్లో రకరకాల బాణసంచా పేలుళ్లు, చెట్లు, రాకెట్లు, పాములు వంటి వాటిని పేల్చి విజయదశమి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. హర్యాణా కాళికామాత కళాకారుల ప్రదర్శన, కాంతార ప్రదర్శన, కేరళ సింగారి మేళం. ప్రత్యేక విద్యుత్ దీపాల సెట్టింగ్, డూప్ కళాకారుల ప్రదర్శనలు, డప్పు వాయిద్యాలు అమ్మవారి కొట్టిమెరవనిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు అమ్మవారి తొట్టిమెరవణి కొనసాగింది. అమ్మవారిని దర్శించేందుకు వచ్చిన భక్తులతో పురవీధులు కిటకిటలాడాయి. శమీదర్శన మహోత్సవం. తొట్టిమెరవని వేడుకల్లో దాదాపు 2 లక్షల మంది భక్తులు పాల్గొని ఉంటారని అంచనా. ఆర్యవైశ్యసభ అధ్యక్షుడు బుశెట్టి రాంమోహన్రావు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి వల్లెంకొండు ప్రతాప్, జాలాది పరమేష్, బుశెట్టి రాజశేఖర్, కొప్పర్తి మధుసూధన లింగయ్య. నిచ్చెనమెట్ల గోపి, సీవీ సురేష్, ఆర్యవైశ్య సభ నాయకులు. సభ్యులు పాల్గొన్నారు. అలాగే శుక్రవారం ఉదయం వాసవీ మాత వసంతోత్సవం పురవీధుల్లో వైభవంగా జరిగింది. డప్పువాయిద్యాల సందడిమధ్య అమ్మవారిని ఊరేగించారు. అమ్మవారికి దారివెంబడి భక్తులు కొబ్బరి కాయలు కొట్టి కర్పూర హారతి ఇచ్చి భక్తిశ్రద్ధలతో పూజించారు.



ప్రత్యేక అలంకరణలో వాసవి మాత తొట్టి మెరవణి



శమీ దర్శనానికి వెళ్తున్న వాసవి మాత

# హెూరాహెూరీగా భగత్‌సింగ్ క్రికెట్ టోర్నమెంట్

**బద్వేల్, అక్టోబర్ 3:**
భగత్ సింగ్ జయంతి, దసరా పండుగను పురస్కరించుకొని డివైఎఫ్ఐ అధ్వర్యంలో బద్వేలులో కడప జిల్లా స్థాయి భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. గురువారం నాడు బిజీవేముల వీరారెడ్డి కాలేజీ గ్రౌండ్‌లో ఫైనల్ మ్యాచ్ జరిగింది. విన్నర్స్,రన్నర్ కు బద్వేలు మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహా రెడ్డి,బద్వేలు అర్బన్ సిఐ లింగప్ప డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ కప్పులు, మెడల్స్ అందించారు. విజేతకు రూ.15,000, రన్నర్‌కు రూ.10,000 అందించారు. ఈ సందర్భంగా బద్వేలు మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహా రెడ్డి, అర్బన్ సిఐ లింగప్ప ు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తి పెంచే క్రీడలు నిర్వహిస్తున్న %ణ్ఖీ×% నాయకత్వానికి అభినందనలు అన్నారు.యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా సన్మార్గంలో పుట్టిన దేశానికి,ప్రాంతానికి,తల్లిదండ్రులకు మంచి పేరు,ఖ్యాతిని తేవాలని అన్నారు.ముఖ్యంగా అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా యువత ఉండాలన్నారు.గంజాయి,డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలను తర్మకొట్టాలని ఆ శక్తి ఒక యువతకి మాత్రమే ఉందని అన్నారు.యువత మున్సిపల్,పోలీసు శాఖ కలిసి బద్వేలు అభివృద్ధికి పాటుపడదామని యువత కలసి రావాలని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి,ధృడత్వానికి ఎంతో ఉపయోగకరం అన్నారు.
డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు,కార్యదర్శి ముడియం.చిన్ని,వీరణాల.శివకుమార్ మాట్లాడుతూ %ణ్ఖీ×% నిరుద్యోగ సమస్య పై పోరాడుతూ అందరికీ విద్యా,అందరికీ ఉపాధి లక్ష్యం కోసం పని చేస్తుందన్నారు. మహనీయుల,స్వతంత్ర్య సమర యోధులు జయంతులు పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు,క్రీడా పోటీలు ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామని అన్నారు.అందులో భాగంగానే దేశ స్వాతంత్ర్యం కోసం అమరుడైన విప్లవ యువ కిషోరం షహీద్ భగత్ సింగ్ జయంతి,చెడు పై మంచి సాధించిన దసరా పండుగను పురస్కరించుకొని బద్వేలు లో భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని అన్నారు.టోర్నమెంటు స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా స్ఫూర్తితో జరిగిందని పాల్గొన్న క్రీడా కారులందరికీ అభినందనలు తెలుపుతున్నామని అన్నారు.
రాబోవు రోజులకు %ణ్ఖీ×% యువజన సమస్యల పై పోరుబాట పడుతుందని ఈ పోరాటంలో యువత అందరూ కలిసిరావాలని పిలుపునిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో %ణ్ఖీ×% బద్వేలు పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ పట్టణ నాయకులు ఓబుల్ రెడ్డి సుధాకర్ సురేష్ నాగేంద్ర సుబ్రహ్మణ్యం చరణ్ పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

# మండల అభివృద్ధికి సహకరించాలి

**ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి..**

**నందలూరు, అక్టోబర్ 3:**
అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి కోరారు. శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయ సభా భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్య, ఉపాధి, డ్వాక్రా, పంచాయతీరాజ్, విద్యుత్, వ్యవసాయ సమస్యల గురించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి చర్చించారు. నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు తీర్మానం ఇవ్వకపోవడంతో ఇతర పంచాయతీలలో ఆ పనులను చేపట్టవలసి వస్తుంది, గ్రామ సభలకు ఎంపీటీసీలకు ఆహ్వానం లేదని ఎంపీటీసీలు పంచాయతీ సెక్రెటరీ ని ప్రశ్నించారు. అభివృద్ధి పనులకు సర్పంచ్, సెక్రటరీ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణన్, తాసిల్దార్ అమరేశ్వరి, సర్పంచులు, మండల అధికారులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధులు





మాట్లాడుతున్న ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి



శమీ దర్శనంలో పాల్గొన్న ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి

# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి..**

**నందలూరు, అక్టోబర్ 3 :**
రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని వేడుకున్నట్లు ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం రాత్రి శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో జమ్మి దర్శనానికి ఆలయం నుండి శ్రీకృష్ణ గీతా మందిరం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు మేళ తాళాలు, బాణాసంచా పేలుస్తూ ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం పూలమాల శాలతో ఘనంగా సత్కరించారు. జమ్మి దర్శనంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనుదీప్ జయసింహ, తుమ్మల శ్రీధర్ గౌడ్, నవాబ్, సోమిశెట్టి ప్రభాకర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన కన్యకా పరమేశ్వరి దేవి

**నందలూరు, అక్టోబర్ 3 :**
మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. అంతరం అమ్మవారు జమ్మి దర్శనానికి ఆలయం నుండి శ్రీకృష్ణ గీతా మందిరం వరకు మేళ తాళాలు, డప్పు వాయిద్యాలు నడుమ బాణాసంచా పేలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. జమ్మి దర్శనంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జమ్మి దర్శనానికి అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం

# శ్రేష్ఠ పథకం ద్వారా చదువుతున్న విద్యార్థులను లోకల్‌గా గుర్తించాలి

**డీఈవో శ్యామ్యూల్ పాల్‌కు వినతి..**


**పెద్దకడబూరు, అక్టోబర్ 3 :**
కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శ్రేష్ఠ పథకం కింద చదువుతున్న విద్యార్థులను లోకల్ అభ్యర్థులుగా గుర్తించాలని తల్లిదండ్రులు పెద్దకడబూరులో జిల్లా విద్యాధికారి శ్యామ్యూల్ పాల్ కు వినతిపత్రం అందజేశారు. 2022 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం కేంద్ర న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత వెనుకబడిన ఎస్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు శ్రేష్ఠ పథకాన్ని ప్రవేశపెటిందన్నారు. ఈ పథకం ద్వారా పేద విద్యార్థులు ఎంపికై వివిధ రాష్ట్రాల్లో చదువుతున్నారని గుర్తు చేశారు. అయితే ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 20 తో వరుసగా నాలుగు సంవత్సరాల కాలంలో ఏ ఒక్క సంవత్సరం బయట రాష్ట్రాలలో చదివినా నాన్ లోకల్ గా పరిగణించబడతారని పేర్కొనడం చాలా బాధాకరమన్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 20 నుంచి శ్రేష్ఠ విద్యార్థులకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ జారీ మొదలుకొని ఎంట్రన్స్ పరీక్ష, పాఠశాలల్లో ప్రవేశాల ప్రక్రియ వరకు రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో జరుగుతున్నాయని తెలిపారు. కానీ జీవో నెంబర్ 20 వల్ల శ్రేష్ఠ పథకం ద్వారా ఎంపికై వివిధ రాష్ట్రాల్లో చదువుతున్న విద్యార్థులను నాన్ లోకల్ గా పరిగణించబడతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం శ్రేష్ఠ విద్యార్థులకు మినహాయింపు ఇవ్వాలని శ్రేష్ఠ విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.



# వేడుకగా శ్రీ వేణుగోపాలస్వామి తెప్పోత్సవం

**భారీగా తరలివచ్చిన భక్తులు..**
**మాజీ ఎమ్మెల్యే విజయమ్మ..**
**సమన్వయకర్త రితిష్ రెడ్డి..**
**డీసీసీబిచైర్మన్ మంచూరు..**
**బిజెపి నేత రోషన్న..**

**అట్లూరు అక్టోబర్ 3:**
మండలంలోని కొండూరు గ్రామంలో జరిగిన దసరా ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి శ్రీ వేణుగోపాల స్వామి, రుక్మిణి, సత్యభామ స్వామివారు ఎర్రచెరువులో తెప్పపై విహరిస్తూ భక్తకోటికి దర్శనమిచ్చారు. ఉదయం ఉభయదారుల ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి మూలవిరాట్కు ఘనంగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఉభయ వరస రావడంతో అలంకార మండపంలో స్వామివారి ఉత్సవ మూర్తులకు విశేష పూజలను నిర్వహించి, ధూప, దీప, నైవేద్యాలను సమర్పించారు. అనతరం హస్వ వాహనంపై ఊరేగింపుగా ఎర్ర చెరువు వద్దకు చేరుకోగ పారవేటు కార్యక్రమం ముగించుకుని ఉత్సవ విగ్రహాలను తెప్పలపై ఎక్కించి పుష్కరిణిలో ప్రదక్షిణలు చేశారు.తెప్పలపై స్వామివారిని దర్శించుకొనేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి, డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, బద్వేల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న లు తెప్పోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం రితిష్ రెడ్డి, విజయమ్మ, సూర్యనారాయణ రెడ్డి, రోశన్న లను ఆలయ ధర్మకర్త నందగోపాల్ రెడ్డి, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి లు శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఉత్సవ మూర్తులను కొండూరు వీధుల్లో బాజాభజంత్రీల నడుమ ఊరేగించారు.తెప్పోత్సవంతో కొండూరు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు ముగిసాయి. ఉభయదారులు,ఆలయ ధర్మకర్త బోవిళ్ళ నందగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ బోవిళ్ళరామకృష్ణారెడ్డి, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిళ్ళ అమర్నాథ్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయుడు పాల్గొన్నారు. ఈసారి బ్రహ్మోత్సవాలకు భక్తుల హాజరు బాగా పెరిగినట్లు నందగోపాల్ రెడ్డి తెలిపారు.రథోత్సవానికి, పుష్పపల్లకి సేవకు, హాశ్వ వాహన సేవకు, తెప్పోత్సవానికి అదికసంఖ్యలో భక్తులు విచ్చేశారు.



కొండూరు గ్రామంలో తెప్పపై విహరిస్తున్న శ్రీ వేణుగోపాల స్వామి, రుక్మిణి, సత్యభామ. పాల్గొన్న నాయకులు



# సీఎం చంద్రబాబు మాటిస్తే నెరవేర్చి తీరుతారు..

### ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 3**

రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు 15 వేల ఆర్థిక తోడ్పాటు అందించడం సంతోషంగా ఉందని కోవూరు ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు.ఆటో డ్రైవర్లకు ఏటా రూ.15,000 ఆర్థిక సహాయం ఇచ్చే కార్యక్రమాన్ని శనివారం లాంఛనంగా ప్రారంభిస్తున్నారని చెప్పారు.కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు దసరా కానుకను ఇస్తోందన్నారు.ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా 2,90,234 మంది ఆటో రిక్షా/ మాక్సి క్యాబ్/ మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.435.35 కోట్లు జమ చేయనుందని పేర్కొన్నారు.కోవూరు నియోజకవర్గంలోనే దాదాపు 3 వేలమందికి ఈ పథకం అమలవుతోందని అన్నారు. ఈ పథకం అమలు ద్వారా తక్కువ ఆదాయం ఉండే కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆమె తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆమె వెల్లడించారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల అమలుతో కూటమి ప్రభుత్వం తన ప్రాధాన్యతను చాటి చెప్పిందని వివరించారు.



టెర్రర్ గార్డెన్స్‌ను పరిశీలించిన అధికారులు

# మెప్మాకు స్వచ్ఛ ఆంధ్రలో అరుదైన గౌరవం

**నెల్లూరు, అక్టోబర్ 3 :**

బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని మెప్మాకు స్వచ్ఛ ఆంధ్రలో అరుదైన గౌరవం దక్కింది. మెప్మాలోని నాలుగవ సమైక్య లో టెర్రర్ గార్డెన్స్ ఏర్పాటు చేసి వివిధ రకాల కూరగాయలు.పూలు సాగు చేయడంతో ఈ స్థానం దక్కిందని మెప్మా ఐబి అంకయ్య ఓ ప్రకటనలో తెలిపారు.ఇటీవల స్వచ్ఛంద అధికారులు వీటిని పరిశీలించి రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదిక అందించారు. రాష్ట్రస్థాయిలో జరిగిన ఎంపికలలో బుచ్చి మెప్మా పేరు ఉండడం సంతోషంగా ఉందన్నారు.టెర్రర్ గార్డెన్స్ పై పొదుపు సంఘాల లోని మహిళలను ప్రోత్సహించిన ఆర్ పి షబ్నంను అభినందించారు.

# వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డికి చోటు

**నెల్లూరు, అక్టోబర్ 3:**

వైసీపీ సీనియర్ నాయకుడు, అల్లూరు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డికి వైసీపీ సముచిత స్థానం కల్పించింది.కేంద్ర పార్టీ కార్యాలయం విడుదల చేసిన సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో ఆయనకు స్థానం కల్పించింది. గత ఎన్నికల సమయంలో వైసీపీలో చేరిన విష్ణువర్ధన్ రెడ్డి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపిక పట్ల కావలి, కోవూరు నియోజవర్గంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి

# పెట్టుబడిదారుల విద్యా కార్యక్రమం 'నివేశ్ బస్ యాత్ర'

**నెల్లూరు, అక్టోబర్ 3 :**

భారతదేశంలోని రెండవ పురాతన ఆస్తి నిర్వహణ సంస్థ కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ (కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్‌కు పెట్టుబడి నిర్వాహకుడు), తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో దాదాపు నెల రోజుల పాటు పెట్టుబడిదారుల విద్యా కార్యక్రమం 'నివేశ్ బస్ యాత్ర'ను నిర్వహిస్తోంది. దానిలో భాగంగా ఈ బస్సు నెల్లూరు కు శుక్రవారం చేరుకుంది. కర్నూలు, అనంతపురం, తిరుపతి, నెల్లూరు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం మీదగా ప్రయాణించి, ప్రతి నగరంలోని స్థానిక నివాసితులకు పెట్టుబడిదారులకు అవగాహన కల్పిస్తోంది. ఈ సందర్భంగా కెనరా రోబెకో ఏఎంసి మేనేజింగ్ డైరెక్టర్ , చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రజనీష్ నరులా మాట్లాడుతూ "నేటి ఆర్థిక రంగంలో, విజ్ఞానం అనేది అవగాహన వలె శక్తివంతమైనది. తగిన సమాచారం ఉన్న పెట్టుబడిదారుడు తమకు తాముగా మెరుగైన నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా విస్తృతస్థాయిలో ఆర్థిక పర్యావరణ వ్యవస్థను కూడా బలోపేతం చేస్తాడు.పెట్టుబడి జ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి, ఆచరణీయంగా మార్చడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని అన్నారు. "నివేశ్ బస్ యాత్ర ఆర్థిక విద్యను సమాజాలకు నేరుగా తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుంది.ఇప్పటికే కేరళ, పంజాబ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు , కర్ణాటక వంటి రాష్ట్రాలకు చేరుకున్న మేము ఇప్పుడు దానిని తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌కు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు .హైదరాబాద్, కర్నూలు, అనంతపురం, తిరుపతి, నెల్లూరు, గుంటూరు, విజయవాడ నుండి విశాఖపట్నం నివాసితులకు పెట్టుబడులను సరళీకృతం చేయడానికి, అపోహలను తొలగించడానికి, దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికను స్వీకరించడానికి



నివేశ్ బస్ యాత్రకు సిద్ధమైన బస్సు

ఇది సహాయపడుతుంది" అని అన్నారు."ఆర్థిక జ్ఞానాన్ని ఆచరణాత్మకంగా అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పెట్టుబడిదారులను శక్తివంతం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము " అని కెనరా రోబెకో ఏఎంసి, సేల్స్ %ది% మార్కెటింగ్ హెడ్ గౌరవ్ గోయల్ అన్నారు."ఈ కార్యక్రమం ద్వారా, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిని సరళీకృతం చేయడం, కార్యాచరణ మార్గదర్శకత్వాన్ని అందించడం, సాధారణ అపోహలను తొలగించటం, పెట్టుబడిదారులు విశ్వాసాన్ని పెంపొందించుకోవడం, సంపద సృష్టికి దీర్ఘకాలిక విధానాన్ని అవలంబించడంలోసహాయపడటం మాలక్ష్యం" అని అన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్

### ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ..

**గూడూరు, అక్టోబర్ 3 :**

గూడూరులో జరిగిన సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అధిక ధరలతో డబ్బులు ఆదా చేసుకోలేక కష్టాలు పడుతూ కన్నీటి పర్యంతంలో మన కూటమి ప్రభుత్వం మరి ముఖ్యంగా బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజల కష్టాలను తెలుసుకొని స్పందించి ప్రజల కష్టాలను ఏ విధంగా మనం తీర్చగలము అనే ఆలోచనతో జిఎస్టిని తగ్గిస్తే ప్రజలు చాలావరకు డబ్బులు ఆదా చేసుకోగలరు మరియు ఏ వస్తువైనా కొనగలరు అనే దృక్పథంతో ఆయనజిఎస్టిని మన రాష్ట్రానికి ప్రవేశ పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మీడియా ముఖంగా తెలియజేశారు. ఎన్ని ప్రభుత్వాల వచ్చిన చేయలేని గొప్ప పని మన కూటమి ప్రభుత్వం సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజల కన్నీటిని తుడిచిందన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలను



సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కరపత్రాలను ప్రజలకు అందిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్

ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అభివృద్ధి సంక్షేమం శూన్యం

### మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 3 :**

కూటమి ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలు తప్ప, అభివృద్ధి, సంక్షేమ జాడ కనిపించడం లేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. పొదలకూరు మండలం కళ్యాణ పురం గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు,సూపర్ ఫ్లాప్ అయినా, సూపర్ హిట్ అని చెప్పుకోవడం కూటమినేతలకే చెల్లిందన్నారు.

జిల్లాలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పిపోయాయని పేర్కొన్నారు.ప్రజలు జగనన్న పాలనలో జరిగిన మేలును, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలను బేరీజువేసుకొని,ఎప్పుడు ఎన్నికలు వచ్చినా,జగనన్నను గెలిపించుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారని పేర్కొన్నారు.జగనన్న ముఖ్యమంత్రి కాగానే డిజిటల్ బుక్ తెరిచి అన్యాయాలకు, అక్రమాలకు సూత్రధారులైన కూటమి నాయకులు, పాత్రధారులైన అధికారుల భరతం పడతా మన్నారు. ప్రజలందరికీ



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు.నూతనంగా ఇల్లు నిర్మించుకున్న అక్కెం వెంకటేశ్వర్లు రెడ్డి,లక్ష్మీదేవి దంపతులను ఆయన అభినందించారు.

# వివాహ రిసెప్షన్‌కి హాజరైన మాజీ మంత్రి ప్రసన్న

**నెల్లూరు, అక్టోబర్ 3 :**

నెల్లూరు జిపిఆర్ గ్రాండ్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంటిలెక్చువల్ విభాగం సెక్రటరీ గోపిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్క కుమారుడు గౌతమ్, ఐశ్వర్య ల వివాహ రిసెప్షన్ కి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



పాల్గొన్న మాజీ మంత్రి ప్రసన్న కుమార్ రెడ్డి



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి ప్రసన్న కుమార్ రెడ్డి

నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి,వారి వెంట జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పచ్చిపాల రాధాకృష్ణ రెడ్డి,రాష్ట్ర వాలంటరీ విభాగం సెక్రటరీ కాటంరెడ్డి దినేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్ రెడ్డి, పడుగు పాడు ఉప సర్పంచ్ షేక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లకు సీఎం చంద్రబాబు దసరా కానుక..

### ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 3 :**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు దసరా కానుకను ఇస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో రిక్షా/ మాక్సి క్యాబ్/ మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లోకి ప్రభుత్వం 15 వేలు జమ చేయనుండటంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఒక వైపు కంపెనీలు తెస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు.ఇటు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతున్నారని కొనియాడారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిందని అన్నారు. స్త్రీ శక్తి పథకం అమలుతో ఆదాయం తగ్గిన ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకునేందుకు ఏపీ ప్రభుత్వం ఈ ఆటో డ్రైవర్లకు సేవలో పథకం అమలు చేస్తోందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 2,90,234 మంది ఆటో డ్రైవర్లకు పథకం అమలవుతోందని పేర్కొన్నారు. అలాగే వాహన యజమానుల కోసం ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్‌ను కుదించిందని, రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను ప్రభుత్వం రూ.3 వేలకు తగ్గించడంపై ఎంపీ హర్షం వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద అందే సహాయం వాహన రిపేర్లు, కుటుంబ అవసరాలు, ఇతర ప్రయోజనాలకు ఉపయోగపడుతుందన్నారు. ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా ఉన్నారని పేర్కొన్నారు.

# రూరల్ సీఐ గుంజి వేణును సన్మానించిన వెంకట రమణయ్య

**నెల్లూరు, అక్టోబర్ 3 :**

నెల్లూరు రూరల్ సర్కిల్ సిఐ గుంజి వేణును న్యాయవాది, సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడుతూ విజయదశమి, నేటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశానని తెలిపారు.ఆధ్యాత్మిక వేత్త తాళ్లూరు పెంచలయ్య దుర్గామాత ఆశీర్వచనం చేసినట్లు తెలిపారు. అమ్మవారు ఆశీస్సులు ఆయనకు, ప్రజలందరికీ కలగాలని కోరుతున్నానని అన్నారు.నెల్లూరు రూరల్ పరిధిలో మరింతగా శాంతి భద్రతలను పరిరక్షిస్తూ,నేరాలను నియంత్రిస్తూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో సిఐ ఉంటూ, పదోన్నతి పొందాలని దైవాన్ని కోరినట్లు తెలిపారు.అలాగే రామలింగాపురం అండర్ బ్రిడ్జి నూతన రోడ్డు పునః ప్రారంభం సందర్భంగా, ట్రాఫిక్ నియంత్రణ చేస్తున్న పోలీసులు పనితీరు అభినందనీయమని అన్నారు.



రూరల్ సీఐ గుంజి వేణును సన్మానిస్తున్న వెంకట రమణయ్య

# సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు

**నెల్లూరు, అక్టోబర్ 3:**

కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో, ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి ఇ. సుధాకర్ హాజరై చెడును వీడి మంచి ప్రవర్తన తో నడచుకొని సమాజం లో గౌరవం గా జీవించాలని,అలాగే చెడు వ్యసనాలకు, చెడు అలవాట్లకు దూరంగా వుండాలని అక్కడ వున్న ఖైదీలకు తెలిపారు.అదేవిదంగా హింసను విడనాడి అహింసా మార్గంలో పయనించిన మహాత్మగాంధీ జన్మదినోత్సవంను ఖైదీల సంక్షేమ దినోత్సవంగా కూడా జరుపుకొనుచున్నారని ఈ సందర్బంగా అక్కడ వున్న ఖైదీలకు తెలిపారు. ఖైదీలకు వున్న హక్కులను తెలియజేస్తు, ప్రభుత్వం వారు అందిస్తున్న పథకాలు వుపయోగించుకొని, ఖైదీలందరు పరివర్తనతో నడచుకొని బైటికి వెళ్లిన తర్వాత మంచిగాతమ కుటుంబాలతో జీవితం గడపాలని జూనియర్ సివిల్ జడ్జి ఈ సందర్బంగా తెలియ జేశారు.





న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ఇ సుధాకర్

# ఆదిత్య హాస్పిటల్లో మెరుగైన వసతులు

### శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 3:**

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన ఆదిత్య హాస్పిటల్ లో అన్ని రకాల రోగాలకు వైద్యులు, వసతులు ఉన్నాయని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోనీ పాత స్టేట్ బ్యాంక్ భవనంలో ఆదిత్య హాస్పిటల్ను ఆయన ప్రారంభించారు. ఈ హాస్పిటల్ పర్యవేక్షకులుగా స్థానిక వైద్యులు భగవాన్ పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలుత వచ్చిన 300 మందికి ఈ హాస్పిటల్ వైద్యులు కార్డులను ఇస్తారని, ఆ కార్డులు తెచ్చుకున్న వారికి వైద్య పరీక్షలకు అయ్యే ఖర్చులు 3%ా% శాతండిస్కౌంట్ వారికి ఇవ్వడంజరుగు తుందన్నారు.ఆదిత్య అలాగే వృద్ధులకు, గిరిజనులకు 30 శాతం డిస్కౌంట్ వైద్య ఖర్చులలో ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఎవరికైనా అనారోగ్యంతో ఉంటే ఫోన్ చేస్తే హాస్పిటల్ కి చెందిన అంబులెన్స్ ఉచితంగా వెళ్లి వారిని తీసుకొని వచ్చి వారి వైద్య పరీక్షలు అనంతరం వాటిని తీసుకుని వెళ్లి తమ ఇళ్ల వద్ద దించుతుందని ఇదంతా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ హాస్పిటల్లో డాక్టర్లు బిందు మాధవి, శశాంక్, ప్రత్యూష, ఝాన్సీ, నాగేంద్ర వైద్యులు ఈ హాస్పిటల్ లో ఉండడం విశేషం అన్నారు. ఇక్కడ చేసిన వైద్య పరీక్షలు సరిపోకపోతే తాము నెల్లూరు వంటి హాస్పిటల్స్ కు వెళ్తామని పేషెంట్లు చెబితే హాస్పిటల్ సొంత అంబులెన్స్ ద్వారా నెల్లూరులో పేషెంట్లు కోరుకున్న హాస్పిటల్ వారిని వారితోపాటు టేక్కేర్‌ను పంపించి అక్కడి హాస్పిటల్‌లో చేర్పిస్తారన్నారు. ఇదంతా ఉచితంగా చేస్తామన్నారు. .కార్డియాలజీ, డ్రగ్ డిడక్షన్, ఆర్థోపెడిక్, డెంటల్, సైకాలజీ, జనరల్ సర్జన్ వైద్య సేవలే కాకుండా, కంటి వైద్య పరీక్షలు కూడా చేయడం జరుగుతుంది అన్నారు. కంటి వైద్య పరీక్షలను వైద్యులు అనిల్ చేస్తారని తెలిపారు.అలాగే ల్యాబ్, ఎక్సరే సైతం ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రజలకు అందుబాటులో మండల కేంద్రంలో ఇన్ని వసతులు కలిగిన హాస్పిటల్ రావడం మనకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ హాస్పిటల్లో ఇన్ని వసతులు ఏర్పాటు చేయడం తనకి ఎంత సంతోషంగా ఉందన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో కొంత ఆదాయం కోల్పోయిన ఆటోడ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఒక్కో ఆటో డ్రైవర్ కు రూ.15 వేలు చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.జిల్లాలో 18,902 మందికి రూ.28.35 కోట్లు అందించబోతున్నామన్నారు. వైసీపీ పాలనలో కేవలం రూ.10 వేలు చొప్పున 16,596 మందికి వాహనమిత్ర పథకం అమలు చేయడం జరిగిందన్నారు.అప్పట్లో కేవలం రూ.16.51 కోట్లు అందించగా, ఇప్పుడు రూ.28.35 కోట్లు ఇస్తున్నామన్నారు. లబ్ధిదారుల సంఖ్య పెరగడంతో పాటు లబ్ధి జరిగే మొత్తాన్ని కూడా కోటమే ప్రభుత్వం పెంచిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.11 కోట్ల మంది ఆటో డ్రైవర్లకు రూ.460 కోట్లమేరా ప్రయోగం చేయకరణ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిబొమ్మిసురేంద్ర, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు నీలం మల్లికార్జున యాదవ్, మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, కృష్ణపట్నం పిఏసిఎస్ చైర్మన్ పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, కృష్ణపట్నం ఆలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, బోలిగర్ల శ్రీను, అక్కయ్య గారి ఏడుకొండలు, సుంకర



మాట్లాడుతున్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి

శ్రీనివాసులు, ముత్తుకూరు సాగునీటి సంఘం అధ్యక్షులు కాకుటూరు రవీందర్ రెడ్డి, కొత్తపల్లి రమేష్ కుమార్, భాస్కర్ రెడ్డి, బాబు నాయుడు, రాగాల శివకృష్ణ,సతీష్ నాయుడు, , శోభన్ ,జనార్ధన్, దాసరి రమేష్, కాంతారావు, చందా వెంకటస్వామి, జీవీబీ మురళీకృష్ణ, డాక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



గంధంతో ఊరేగింపుగా వస్తున్న దృశ్యం

# ఘనంగా మాబుసుబహాని ఉరుసు ఉత్సవాలు

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 3:**
నగరంలోని శ్రీనివాస్ నగర్ విశాల్ మార్ట్ దగ్గరలోని " షాహే గౌసే ఆజం ఆసార్"కమిటీ ఆధ్వర్యంలో మాబూసుబహాని (దస్తగిరి స్వామి) గ్యార్మీ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జష్నే గౌస్సుల్ వారా ఉత్సవ నామకరణంతో రాత్రి 9-30 నుండి 11 గంటల వరకు మౌలానా మొహమ్మద్ ఖుష్ హాల్ అమ్ జది అబుల్ ఉలాయి ఖాతీమో ఇమామ్ తారా మజీద్ , కళ్యాణదుర్గం రోడ్డు, అనంతపురం దస్తగిరి స్వామి జీవిత విషయాలను మహిమలను గత 10 రోజులు గా వివరించారు. 3వ తేదీ రాత్రి స్వామి వారి గంధం పురవీధులలో ఊరేగించారు తెహ్ రీక్ ఫైజానే ఉమర్ ఫారుక్ అధ్యక్షులు హజరత్ హసన్ రజా ప్రత్యేక ప్రసంగము దువా కార్యక్రమం జరిగింది.




చౌడేశ్వరి దేవి జ్యోతులు ఊరేగిస్తున్న దృశ్యం

# ఘనంగా చౌడేశ్వరి దేవి జ్యోతుల ఉత్సవం

**యాడికి, అక్టోబర్ 3 :**
యాడికి మండల కేంద్రంలోని కోనరోడ్డులో ఉన్న చౌడేశ్వరి దేవి అమ్మవారి జ్యోతుల ఉత్సవం భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దసరా పండగను పురస్కరించుకొని శుక్రవారం తెల్లవారుజామున నుండి చౌడేశ్వరి దేవి అమ్మవారి రెండు జ్యోతులను భక్తులు జ్యోతులను తలపై పెట్టుకుని భక్తిశ్రద్ధలతో భక్తి గీతాలు నడుమ నాట్యం చేస్తూ ఊరేగించారు. ఈ ఊరేగింపు నారాయణస్వామి కాలనీ దేవరకట్ట నుండి మైన్ రోడ్డు మీదుగా పాత పోలీస్ స్టేషన్ చెన్నకేశవ స్వామి ఆలయ సర్కిల్. పెద్దమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కోన రోడ్డు లో ఉన్న చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయానికి చేరుకొని జ్యోతులను అమ్మవారిని సమర్పించారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో చేరి అమ్మవారి జ్యోతులను దర్శించు కొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





చౌడేశ్వరి దేవి అమ్మవారి జ్యోతులు ఊరేగిస్తున్న దృశ్యం

# గుత్తిలో ఘనంగా విజయదశమి వేడుకలు

**గుత్తి, అక్టోబర్ 3:**
గుత్తి ,గుత్తి ఆర్ఎస్‌తో పాటు వివిధ గ్రామాల్లో విజయదశమి వేడుకలు గురువారం ఘనంగా ముగిశాయి. విజయదశమి వేడుకలను పురస్కరించుకొని కథ తొమ్మిది రోజులుగా పట్టణంలో వివిధ ఆలయాల్లోనూ మరియు పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం ముత్యాల శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంతో పాటు షిరిడి సాయిబాబా ఆలయం చెట్నేపల్లి గ్రామంలోని లక్ష్మమ్మ ఆలయం తో పాటు వివిధ గ్రామాల్లోని దేవత ఆలయాల్లోనూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొమ్మిది రోజులు పాటు వరుసగా అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించిన భక్తులు చివరి రోజు అయిన గురువారం నాడు ఆయా ప్రాంతాలకు చెందిన స్వామివారిలను ప్రత్యేక వాహనాలు అలంకరించి పట్టణ పురవీధుల్లో డబ్బులు మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. పురస్కరించుకుని ఉత్సవాల్లో పాల్గొనడానికి పట్టణానికి చెందిన ప్రజలతో పాటు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గుత్తి పట్టణంలోని శ్రీ కనక పరమేశ్వరి ఆలయంలోని అమ్మవారిని మరియు గుత్తి ఆర్ఎస్ లోని కన్యకా పరమేశ్వరి అమ్మవారిని పట్టణంలోని దుర్గాదేవి ఆలయంలోని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో అలంకరించి పట్టణ పురవీధుల్లో డబ్బులు నేల తాళాలతో పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా జరిగిన ఊరేగింపు కార్యక్రమాల్లో కేరళ నుంచి విచ్చేసిన డప్పు వాయిద్య కళాకారుల బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పట్టణంలో ప్రారంభమైన స్వామి వాళ్ళ ఊరేగింపు కార్యక్రమం సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమై రాత్రి 9 గంటల వరకు నిరాటంగా కొనసాగింది. ఉత్సవాల సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని భక్తులు పెద్ద సంఖ్యలో బయటికి వచ్చి స్వామివారిని దర్శించుకోవడానికి పోటీపడ్డారు. దీంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆర్ఎస్ లో జరిగిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ప్రతిష్టించి పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి స్వామివారి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో ప్రతిష్టించి పట్టణ పురవీధుల్లో అన్ని స్వాముల వారి విగ్రహాలు ఊరేగింపు చేయడంతో పట్టణంలో కోలాహలం నెలకొంది.



విజయదశమి ఉత్సవాల్లో భాగంగా గుత్తి పట్టణం, గుత్తిఆర్ఎస్ లో అమ్మవారి చిత్రపటాల ఊరేగింపు




విజయదశమి ఉత్సవాల్లో భాగంగా గుత్తి పట్టణం, గుత్తిఆర్ఎస్ లో అమ్మవారి చిత్రపటాల ఊరేగింపులో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

# పెద్దమ్మ తల్లికి ఉయ్యాల పేరంటం

**యాడికి, అక్టోబర్ 3 :**
శరన్నవరాత్రులలో భాగంగా యాడికి మెయిన్ బజార్లో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లికి ఉయ్యాల పేరంటం (డోలోత్సవం) పూజ సహస్ర దీపాలంకరణ మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు కోలాటం ప్రదర్శించారు. ఆలయం వద్ద దీపాల అలంకరణ నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో చేరి పూజా కార్యక్రమంలో పెద్దమ్మతల్లి అమ్మవారికి మొక్కుల చెల్లించుకున్నారు తీర్థ ప్రసాదాలు తీసుకొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.



పెద్దమ్మ తల్లి వద్ద చిన్నారుల కోలాటం



శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లికి డోలోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



యాడికిలోని పెద్దమ్మ తల్లి అమ్మవారికి దీపాలతో అలంకరణ . కోలాటం ఆడుతున్న దృశ్యం



జ్యోతులు ఊరేగిస్తున్న భక్తులు

# ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవికి జ్యోతులు

**పెద్దపప్పూరు, అక్టోబర్ 3 :**
దసరా పండగ సందర్భంగా పెద్దపప్పూరు మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవికి జ్యోతులు సమర్పించారు. శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటలకు తొగట వీర క్షత్రియులు జ్యోతులు సమ్పించారు. ముందుగా గంగ తీర్థంతీసుకువచ్చి దేవర ఇంట్లో జ్యోతులు తయారు చేశారు. బియ్యం పిండి బెల్లం పాకంతో తయారుచేసి నూలు పోగలతో చుట్టి జ్యోతులు తయారు చేశారు. జ్యోతులను నెత్తిన పెట్టుకొని చౌడేశ్వరి పాటలతో ఆనందంగా ఉత్సాహంగా ఆడుతూ పాడుతూ ఆలయానికి చేరుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు చింతా కర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పెద్దపప్పూరు మండల కార్యదర్శి చింతా పురుషోత్తం, బండారు ప్రకాశ్, ఆదినారాయణ, దాసరి రామకృష్ణ, చింతా సుదర్శనన్ స్టోర్ డలర్ సిమ్మ పూజారి, నారాయణస్వామి పాల్గొన్నారు.



ఆర్ఎఫ్ గుడిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో

# చక్రస్నానంతో ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 3:**
కలియుగ వైకుంఠుడు అఖిలాండ బ్రహ్మాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు చక్ర స్నానంతో ముగిశాయి. ఉదయం హౌసింగ్ బోర్డులోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో ఆలయ అర్చకులు స్వామివారికి సుగంధ ద్రవ్యాలతో చక్రస్నానం నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆర్ఎఫ్ రోడ్డు లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో ఉదయం మూలవిరాటులకు విశేష పూజలు నిర్వహించి మందిర ప్రాంగణంలో శ్రీదేవి భూదేవి సహిత శ్రీహరికి సుగంధ ద్రవ్యాలు పంచామృత అభిషేకాలను నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను వివిధ పుష్పమాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.




హౌసింగ్ బోర్డులోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో



యాడికి పంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ విగ్రహం, చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఈఓఆర్‌డి. ఇన్చార్జివో శశికళ. సర్పంచ్ పండు అనురాధ. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఈఓఆర్‌డి. ఇంచార్జ్ ఈవో శశికళ, సర్పంచ్ అనురాధ

# యాడికిలో ఘనంగా గాంధీ జయంతి

**యాడికి, అక్టోబర్ 3 :**
గాంధీ జయంతి పురస్కరించుకొని చిత్రపటానికి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. యాడికి పంచాయితీ కార్యాలయంలో ఈఓఆర్‌టి. ఇంచార్జ్ ఈవో శశికళ, సర్పంచ్ పండు అనురాధ పంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ విగ్రహానికి. చిత్రపటానికి పూల మాలలు వేసి టెంకాయ కొట్టి మొక్కుకున్నారు మహాత్మా గాంధీ రాష్ట్రం కోసం స్వాతంత్రం కోసం చేసిన సేవలపై సిబ్బందికి వివరించారు. అనంతరం బస్టాండ్ సర్కిల్లో ఉన్న గాంధీ విగ్రహానికి కూడా ఇ ఓ ఆర్ డి ఇన్చార్జి ఈవో శశికళ. సర్పంచ్ పండు అనురాధ. సీనియర్ అసిస్టెంట్ లక్ష్మేంద్ర. సిబ్బందితో వెళ్లి పూల వేశారు. అలాగే టిడిపి జెసి అభిమానులు ఆదినారాయణ. విశ్వనాథ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ కి పూల మాల మాల వేశారు.
యాడికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా ఉదయం 6 గంటలకే విగ్రహాలను శుభ్రం చేయించి పెయింటింగ్ చేయించి మంగళ వాయిద్యాలతో శోభాయాత్రగా దాదాపుగా 60 మంది పైగా ఆర్యవైశ్య సంఘ పెద్దలు పిల్లలు వేద పండితులచే పూజా కార్యక్రమాలు నిర్వహించి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు జాతిపిత మహాత్మా గాంధీకి జై అంటూ నినాదాలు పెద్ద ఎత్తున చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు. టిడిపి నాయకులు



రాయల చెరువు గ్రామంలో పరిశుభ్రత చర్యలను పరిశీలిస్తున్న మలేరియా యూనిట్ అధికారి శ్రీనివాసులు. నీటితోట్లలో పరిశీలిస్తున్న అధికారి శ్రీనివాసులు. మురికి కాలువలో మందు పిచికారి చేస్తున్న దృశ్యం.

# రాయల చెరువులో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

**యాడికి, అక్టోబర్ 3 :**
యాడికి మండల పరిధిలోని రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శుక్రవారం జిల్లా మలేరియా అధికారి డి. ఓబుల్ ఆదేశాను ప్రకారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రాయలచెరువు 1వ సచివాలయం పరిధి ప్రజలకు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గునియా జ్వరాల పై అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే నిర్వహించాలన్నారు. ఇంటిలోని నీటి తొట్లను శుభ్రంగా కడుక్కొని ఒక గంట ఆరబెట్టిన తర్వాత నింపుకోవాలన్నారు. ఇంటి ఆవరణలోని పూల కుండీల నందు తాగి పడేసిన టెంకాయ బొండాలు, తాగి పడేసిన టీ కప్పుల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్‌ను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్ సాయిలతకు రికార్డులన్నీ సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల నుండి వచ్చిన రక్తపూతలను తప్పక పరీక్షించాలన్నారు.
రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జ్వరంతో వచ్చిన ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేల్ సూపర్వైజర్ షబ్బీర్ అహ్మద్ , మేల్ హెల్త్ అసిస్టెంట్ మొయినుద్దీన్, ఆశా కార్యకర్త ఆశా బి పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు

# మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా

**గుత్తి, అక్టోబర్ 3:**
గుత్తి మునిసిపల్ ఆఫీసు, స్థానిక గాంధీ సర్కిల్‌లో గాంధే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి.జబ్బార్ మియా గాంధీ గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయన దేశానికి చేసిని కృషిని తెలియజేసి భారత దేశం స్వతంత్రంగా పరిపాలన, స్వేచ్ఛతో జీవించుటకు గాంధీ అనుకరించిన అహింస తో మరియు ఎందరో ఆయన అడుగుజాడల్లో నడిచి స్వాతంత్ర్యము తీసుకురావుటలో కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకుందామనన్నారు. అలాగే ఈరోజు 121వ జయంతి అందులో భాగంగానే లాల్ బహుదూర్ శాస్త్రి కృషిని, జై జవాన్, జై కిసాన్ అనే నినాదాలకు ప్రతిరూపంగా నిలిచిన ఆయన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాంబాబు శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా, ఆర్.ఓ సతీష్ కమలాకర్ హెల్త్ అసిస్టెంట్లు నెట్టికళ్ళు, సుజాతమ్మ, మునిసిపల్ సిబ్బంది, గుత్తి కోట పరిరక్షణ సమితి విజయభాస్కర్, జన విజ్ఞాన వేదిక సభ్యులు, వివిధ రాజకీయ పార్టీ ప్రముఖులు, పట్టణ ప్రజలు, మునిసిపల్ వర్కర్స్ పాల్గొన్నారు. కమీషనర్ బి.జబ్బార్ మియా ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

పట్టణ ప్రజలందరూ సెప్టెంబర్ 17 నుండి ఈరోజు వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్-భారత్, స్వచ్ఛ-ఆంధ్ర, స్వచ్ఛ్ - గుత్తి , పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత అని నినాదాలు అనుగుణంగా స్వచ్ఛత సేవా కార్యక్రమాలులో పాల్గొని విజయవంతం చేసిన ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యుగులు, సంస్థలు పాఠశాలలు, కాలేజీలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా వారు అందరూ మునిసిపల్ అధికారులకు, సచివాలయ సిబ్బందికి, సహకరించి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మునిసిపల్ ఆఫీసు ద్వారా కృతజ్ఞతలు తెలుపుతున్నామని కమీషనర్ బి.జబ్బార్ మియ పేర్కొన్నారు.

పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షులు అబుబాకర్ కార్యదర్శి రామ్మోహన్ కోశాధికారి కుల్లాయిబాబుల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ మరియు లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వతంత్ర ఉద్యమంలోనూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలోని ఇద్దరు నేతలు సమానంగా పోటీపడి పని చేశారన్నారు వారి సేవలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.




పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జాతీయ నాయకుల జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ

**సి టి ఓ. షేక్ సోనియా తార..**



జీఎస్టీ తగ్గింపుపై వ్యాపారస్తులకు అవగాహన కల్పిస్తున్న సి డి ఓ సోనియా తార.

**యాడికి, అక్టోబర్ 3:**
యాడికి ఎంపీటీవో సమావేశ భవనంలో శుక్రవారం సీటీవో సోనియా తార. ఇంచార్జ్ ఎంపీడీవో. ఈ ఓ ఆర్ డి శశికళ డి సి టి ఓ శ్రీనివాసులు అంగన్వాడి సూపర్వైజర్ విజయ్ కుమారి ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై మండి బజార్ వ్యాపారస్తులకు. దుకాణదారులకు. పట్టు వస్త్రాల దారులతో తదితర వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు పై అవగాహన కలిగించారు. అనంతరం ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఈవో. షేక్ సోనియా తార. ఇంచార్జ్ ఎంపీడీవో. ఈ ఓ ఆర్ డి శశికళ. డిసిటివో శ్రీనివాసులు. అంగన్వాడి సూపర్వైజర్ విజయ్ కుమారి. ఆయా శాఖ సిబ్బంది యాడికి లోని కిరాణా షాపు యజమానులు. పట్టు వస్త్రాల యజమానులు. ఆయా శాఖ సిబ్బంది రైతులు. అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ర్యాలీ ఎంపీటీవో సమావేశ భవనం నుండి మైన్ రోడ్డు మీదుగా వైయస్సార్ సర్కిల్. బస్ స్టాప్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సి టి ఓ. ఎస్.సోనియాతార. ఇన్చార్జ్ ఎంపీటీవో. ఈఓఆర్డి శశికళ. టి సి టి ఓ శ్రీనివాసులు. అంగన్వాడి సూపర్వైజర్ విజయ్ కుమారి. అనుబంధ రంగాలపై ఉన్న లబ్ధి గురించి రైతులకు. వ్యాపారస్తులకు సామాన్య ప్రజలకు. ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. వాటి వివరాలు ఈ విధంగా వివరిస్తూ నిత్యవసర వస్తువులు. జీఎస్టీ నిత్యవసర వస్తువులు. పట్టు వస్త్రాలు తదితర వాటిపై జీఎస్టీ 12% నుండి 5%కి తగ్గింపు. తదితర వాటిపై







జీఎస్టీ తగ్గింపు పై పోస్టర్ విడుదల చేస్తున్న సిడిఓ సోనియా తార. ఇంచార్జ్ ఎంపీడీవో. ఈ ఓఆర్డి శశికళ. సమావేశానికి హాజరైన వ్యాపారస్తులు

# ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం

**అనంతపురం రూరల్, అక్టోబర్ 3:**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ శ్రీమతి.డాక్టర్ .ఎస్. నిర్మలమురళి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. రమణిబాబా ద్వితీయ వర్ధంతి సందర్భంగా శిష్యులు సరళ, మోహన్ రెడ్డి, శ్రీవాణి, విజయ భాస్కర్ రెడ్డి, గురు ప్రణీత్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమము చేసామన్నారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజల ఆకలి తీర్చడం సంతోషంగా ఉందన్నారు. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్నవారికి సహాయం చేయాలని కోరారు. ఇవాళ దాదాపు 150 మందికి పైగా అన్నదానం చేసామన్నారు. పేదల ఆకలి తీర్చడం అదృష్టంగా భావించి వీలున్న ప్రతి ఒక్కరు అన్నదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబుళపతి శ్రీమతి భవాని నబి రసూల్, చంద్రశేఖర్, రవి కుమార్‌తదితరులు పాల్గొన్నారు.




అన్నదానం చేస్తున్న దృశ్యం

# రావణ, కుంభకర్ణ విగ్రహాలు దహనం

**ఆదోనిలో ఘనంగా విజయదశమి ఉత్సవాలు..**

**ఆదోని, అక్టోబర్ 3:**
ఆదోనిలో విజయదశమి పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని రెండు ప్రాంతాల్లో రావణ కుంభకర్ణ విగ్రహాల దహన కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఆదోని మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన రావణ కుంభకర్ణ విగ్రహాల దహన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పార్థసారథి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు బాణాలను వదిలి రావణ కుంభకర్ణ విగ్రహాలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శక్తి గుడి ప్రాంతంలో జరిగిన విగ్రహాల దహనం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు బాణం వదిలి రావణ కుంభకర్ణ విగ్రహాలను దానం చేశారు. శక్తి గుడి ప్రాంతంలో ఉన్న ప్రజలు కూడా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కిల్చన్ పేటలోని పెద్ద శక్తి గుడిలో విజయదశమిని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఉత్సవమూర్తులను ఊరేగించారు. మున్సిపల్ మైదానంలో దహన కార్యక్రమానికి ముందు విక్టోరియా పేట లోఉన్న రాముని దేవాలయం నుంచి రాముని విగ్రహాన్ని ఊరేగింపుగా చేశారు. అనంతరం రామలీల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



రావణ, కుంభకర్ణ విగ్రహాలు దహనం చేస్తున్న దృశ్యం







రావణ, కుంభకర్ణ విగ్రహాలు దహనం చేస్తున్న దృశ్యం . తలకిస్తున్న భక్తులు

# హులికన్విలో ఘనంగా దసరా వేడుకలు

**ఆటలు పోటీలతో అలకరించిన గ్రామస్తులు**

**పెద్దకడబూరు, అక్టోబర్ 3 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని హులికన్వి గ్రామంలో గ్రామ సర్పంచ్ చిన్న మహదేవ ఆధ్వర్యంలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. విజయదశమి సందర్భంగా శ్రీ గంగాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా పండుగ సందర్భంగా గ్రామంలోని పురుషులు, మహిళలకు ఆటలు పోటీలు నిర్వహించారు. పురుషులకు కళ్లకు గంతలు కట్టి పిల్లనగ్రోవి శబ్ధాన్ని అనుసరించి ఉంగరాన్ని వెతకడంపై పోటీలు నిర్వహించారు. అలాగే మహిళలకు పీపి కూయడం పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో కుప్పగల్లు అల్లమ్మ ప్రథమ స్థానంలో నిలువగా గవిగట్టు అంజినమ్మ, బసలదొడ్డి నరసమ్మ ద్వితీయ, తృతీయా స్థానాలలో నిలిచి ప్రతిభ చాటారు. ప్రథమ స్థానంలో నిలిచిన కుప్పగల్లు అల్లమ్మకు శ్రీను రూ. 2 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన గవిగట్టు అంజినమ్మకు డీలర్ తిమ్మప్ప, నాగప్ప రూ. 1500, తృతీయ స్థానంలో నిలిచిన బసలదొడ్డి నరసమ్మకు కోసిగి వీరేష్ రూ. 1000 ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అలాగే పోటీలలో పాల్గొన్న మిగిలిన ఐదు మంది మహిళలు ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున గ్రామ సర్పంచ్ చిన్న మహదేవ, బాపులదొడ్డి టీడీపీ గ్రామ అధ్యక్షులు నర్సిరెడ్డి ప్రోత్సాహక బహుమతులుగా అందజేశారు. దసరా పండుగ సందర్భంగా గ్రామస్తులలో ఉత్సాహం నింపేందుకు ఆటలు పోటీలు నిర్వహించామని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నల్లారెడ్డి, బాపులదొడ్డి అయ్యప్ప, పీకలబెట్ట మూకిరెడ్డి, ఈరన్న, మస్కి లక్ష్మన్న, పెద్ద మహదేవ, టవర్ తిమ్మప్ప, వీరారెడ్డి, తిక్కయ్య, పరమేష్, గవిగట్టు వెంకటేష్, కుప్పగల్లు మహదేవ, టీడీపీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.





నాయకులను శాలువాలతో సన్మానించిన గ్రామస్తులు. దసరా ఆటలు పోటీల్లో పాల్గొన్న మహిళలు



కుప్పగల్లు అల్లమ్మకు ప్రథమ బహుమతి రూ. 2 వేలు అందజేస్తున్న శ్రీను



కళ్లకు గంతలు కట్టుకొని ఉంగరాన్ని వెతుకుతున్న గ్రామ సర్పంచ్ చిన్న మహదేవ





గవిగట్టు అంజినమ్మకు ద్వితీయ బహుమతి రూ. 1500 అందజేస్తున్న డీలర్ తిమ్మప్ప
బసలదొడ్డి నరసమ్మకు మూడవ బహుమతి రూ. 1000 అందజేస్తున్న కోసిగి వీరేష్

# ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ కొనసాగించాలి

**నల్ల బ్యాడ్జీలతో దళితుల నిరసన..**

**గుత్తి, అక్టోబర్ 3:**
ఆర్డిటికి ఎస్సీఆర్ఏ నంబర్లు పునరుద్ధరించాలని కోరుతూ గుత్తిలో గాంధీ చౌక్ వద్ద పలువురు ప్రజా సంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు నల్లబ్యాడ్జుల్ ధరించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనంతపురం జిల్లా పీడిత వర్గాల పక్షాన పనిచేస్తున్న ఆర్డిటి సంస్థకు సంబంధించిన ఎఫ్సీఆర్ నెంబర్ రద్దు చేయటం బడుగు బలహీన వర్గాల హక్కులను కాలరాయటమేనన్నారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఇతర దేశాల నుండి ఇక్కడికి వచ్చి ఈ ప్రాంతంలో పేదరికం నిర్మూలింప చేయడానికి బడుగు బలహీన వర్గాలకు తక్కువ ధరకు వైద్య సేవలు అందించడానికి అనేక ప్రాంతాల్లో ఆసుపత్రులను నిర్మించడం గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలో నిర్మించడంతోపాటు ఉన్నత విద్యకు అవసరమైన తోడ్పాటు అందిస్తున్నారు. అయితే ఆర్థిక సంస్థపై అపవాదులు మోపి బడుగు బలహీన వర్గాలకు సేవలను దూరం చేయటానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు బండల రామాంజనేయులు సిపిఐ నాయకులు రామదాసు జనసేన నాయకులు కార్తీక్ కుమార్ ఎంఆర్పిఎస్ నాయకులు అంజన్ ప్రసాద్ తో పాటు వివిధ గ్రామాలకు చెందిన దళితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న దళిత సంఘాలు మరియు ప్రజా సంఘాల నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న సూపర్వైజర్ లీలావతి

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు

**రోళ్ల, అక్టోబర్ 3:**
సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జరుగుతున్న పోషణ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మడకశిర ప్రాజెక్ట్ సిడిపిఓ నాగమల్లేశ్వరి ఆదేశాల మేరకు ఐసీడీఎస్ సూపర్వైజర్ లీలావతి ఆధ్వర్యంలో కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్- పోషణ వేడుకను శుక్రవారం రత్నగిరి లో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మాట్లాడుతూ పోషణపై పురుషులకు అవగాహన కల్పించాలని కుటుంబ ఆరోగ్యం, పోషణ, తల్లి%-%శిశు సంరక్షణలో పురుషులు కూడా సమానంగా పాల్గొనాలని తెలియజేశారు. పోషణ ఛాంపియన్లుగా పురుషులను గుర్తించి కుటుంబం/సమాజంలో పోషకాహారం పై పురుషులలో చైతన్యం తీసుకురావాలని ప్రతినెల నిర్వహించే సి బి ఈ కార్యక్రమాలలో పురుషులు కూడా పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు, పురుషులు కూడా మహిళలతో పాటు కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ లో పాల్గొని సూచనలు ఇవ్వవచ్చని పురుషులకు తెలియజేశారు,తండ్రి పాత్ర %-% గర్భిణులు, చిన్నారులకు సమయానికి సరైన ఆహారం, విశ్రాంతి అందేలా చూసుకోవడం, సమాజంలో మాదిరి(మోడల్ పర్సన్) వ్యక్తులు %-% మంచి ఆచరణలు పాటించే పురుషులను ఇతరులకు ఆదర్శంగా పరిచయం చేయడం, ఆరోగ్యకర జీవనశైలి ప్రోత్సాహం %-% వ్యాయామం, పోషకాహారం, శుభ్రత వంటి అలవాట్లను కుటుంబం మొత్తంలో పురుషులు ప్రోత్సహించాల న్నారు,విఅలాగే లబ్ధి ధారులతో ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రమాదేవి, శివలింగమ్మ, రాజమ్మ, గర్భావతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.


పురుషులకు అవగాహన కల్పిస్తున్న సూపర్వైజర్ లీలావతి

# ఉపాధి హామీ గ్రామ సభ

### మండల టిడిపి నాయకులు..

**అగళి, అక్టోబర్ 3 :**
మండలంలోని ఇనగలూరు గ్రామ సచివాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి స్థానిక సర్పంచ్ మంజుల నటరాజ్ అధ్యక్షంలో ఏపీ ఓ మంజునాథ ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం 2026-27 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన పనులను గుర్తించి ప్రణాళికను రూపొందించడానికి గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఉపాధి హామీ పథకం ద్వారా పనులు సద్వినియోగం చేసుకొని గ్రామాలలో వలస కూలీలను నివారించాలని కోరారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం కోడి పల్లి పంచాయతీలో పంచాయతీ సర్పంచ్ నరసింహామూర్తి ఎంపిపి రేణుక కామరాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ తిప్పేస్వామి నాయకులు పంచాయతీ అధ్యక్షులు మంజుల నటరాజ్, పంచాయతీ కార్యదర్శి రంగనాథ్, ఏపీవో మంజునాథ్, టెక్నికల్ అసిస్టెంట్ దేవగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ మధు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


ఉపాధి హామీ గ్రామ సభలో పాల్గొన్న నాయకులు

# విలేకరులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**అగళి, అక్టోబర్ 3 :**
మండల పాత్రికేయులకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు విజయదశమి పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు అగళి మండలంలోని 15 మంది పాత్రికేయులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి చొరవ తో విలేకరులకు దసరా కానుకగా కిట్లను అందిస్తున్నామన్నారు. సమాజంలో విలేకరుల సేవలను గుర్తించి ఈ కిట్లను అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్ మండల కన్వీనర్ తిప్పేస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచప్ప యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, సింగల్ విండో అధ్యక్షులుకుమారస్వామి, సింగల్ విండో డైరెక్టర్ శివప్ప సీనియర్ నాయకులు కెఎన్ రమేష్,యువ నాయకుడు ఎస్బిఐ మంజునాథ్,నాగరాజు నారాయణ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన టిడిపి నాయకులు




తుంగతంపర గ్రామ నదీ కరకట్ట కోత. వరద నీటిలో మునిగిన పంట పొలాలు

# వంశధార ఉగ్రరూపం

## వంశధారకు పోటెత్తిన వరద
## 3వ ప్రమాద హెచ్చరిక జారీ..
## ఐదేళ్ల తరువాత భారీ వరద ..
## నీటి మునిగిన పంట పొలాలు ..
## జలదిగ్బంధంలో గ్రామాలు ..

**హిరమండలం/ ఎల్ఎన్ పేట, అక్టోబర్ 3:**
అల్పపీడన ప్రభావంతో ఒరిస్సా క్యాచ్మెంట్ ఏరియాలో కురిస్తున్న భారీ వర్షాలకు వంశధార నది పొంగిపొర్లింది.శుక్రవారం ఉదయం నుండి క్రమేపీ వంశధారలో వరద నీటి మట్టం పెరుగుతూ ఒంటి గంట సమయానికి1.04 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహానికి చేరుకొని ఉగ్రరూపం దాల్చింది.గొట్టా బ్యారేజి వద్ద మూడువ ప్రమాద హెచ్చరిక అధికారులు జారీ చేశారు.బ్యారేజీ 22 గేట్లు ఎత్తి నదీ దిగువ భాగానికి నీరు విడుదల చేశారు.2019 ఆగష్టు నెలలో 1.11 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించగా, ఐదు ఏళ్ళు తరువాత వరద నీరు ప్రవహించడం హిరమండలం, లక్ష్మీనర్సుపేట,మండలాలు నదీ తీర ప్రజలు భయాందోళన చెందారు. నదీ తీర గ్రామాల లోతట్టు ప్రాంతాలు వరద ముంపునకు గురైయ్యాయి.గులుమూరు, నివగాం రహదారి పై వరద నీరు ప్రవహించడం రాకపోకలు నిలిచిపోయాయి.తుంగతంపర గ్రామ నదీ కరకట్ట కోతకు గురైంది.మహేంద్ర తనయ నదీకి వరద తో జలదిగ్బంధంలో జిల్లేడు పేట.లక్ష్మీనర్సుపేట బంగారమ్మ తల్లి గుడి నీటి మునిగింది.మిరియాపల్లి,ఎల్ ఎన్ పేట మండలాలు పంట పొలాలు నీట మునిగాయి.ఆకస్మిక వరద తో రైతులు ఆర్థికం గా నష్టపోయారు.లక్ష్మీనర్సుపేట మండలంలోని మిరియాపల్లి,ఎల్ ఎన్ పేట, దబ్బపాడు,వాడవలస గ్రామాల్లో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పర్యటించారు.సాయాంత్రానికి క్రమేపీ తగ్గుముఖం పట్టడం తో రాత్రికి 9 గంటలకు 75 వేలు క్యూసెక్కుల


గొట్టా బ్యారేజ్

వరదనీరు ప్రవహిస్తోందని డిఇ సరస్వతి తెలిపారు.




వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ . గులుమూరు-నివగాం రహదారిపై వరద నీరు. నీట మునిగిన బంగారమ్మ తల్లి గుడి

# భక్తిశ్రద్ధలతో విజయదశమి వేడుకలు

**బత్తలపల్లి, అక్టోబర్ 3:**
మండల కేంద్రంలో విజయదశమి దేవి నవరాత్రుల ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. , గురువారం మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి దేవతలకు పూజలు నిర్వహించారు. బత్తలపల్లిలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలోనూ, శ్రీలలిత త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరుని ఆలయంలోనూ ఉదయం స్వామి వారిని ఆలంకరించి సుప్రభాతం అలంకార సేవలు నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. పెద్దమ్మ బళ్లారి దుర్గమ్మ. కొల్లాపురమ్మ దేవాలయాల్లోనూ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ముఖ్యంగా ఫ్రెండ్స్ లెవెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గ మాత విగ్రహం భక్తులను విశేషంగా ఆకర్షించింది. తొమ్మిది రోజుల పాటు సాగిన ఈ ఉత్సవాలలో ఫ్రెండ్స్ లెవెన్ సభ్యులు నిత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. ప్రతిరోజు సాయంత్రం వేళ భజన కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఉత్సవాల చివరి రోజు విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఫ్రెండ్స్ లెవెన్ సభ్యులు, స్థానిక యువత ఉల్లాసంగా భక్తిపార్వశంతో అమ్మవారి విగ్రహాన్ని ఘనంగా ఊరేగించారు. ఈ ఊరేగింపు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగింది.జై భవాని జై జై భవాని నినాదాలతో డప్పు, వాయిద్యాలతో మధ్య సాగిన శోభాయాత్ర భక్తులకు కనువిందు చేసింది.


వెంకటగారిపల్లిలో పూజలు అందుకుంటున్న సత్యమ్మ


విశేష పూజలు అందుకుంటున్న అమ్మవారి విగ్రహం, కొల్లాపురమ్మ అమ్మవారు


పాత్రికేయులకు కిట్లను అందజేస్తున్న టిడిపి నాయకులు

# పాత్రికేయులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**అమరాపురం అక్టోబర్ 3:**
ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు అమరాపురం మండలం పాత్రికేయులు అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. పాత్రికేయులందరికీ నిత్యవసర సరుకుల కిట్లను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మారుతి ప్రసాద్ ఇంటి ఆవరణలో మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మారుతి ప్రసాద్, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జై కుమార్, వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ దాదా పీర్, క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, వలస బిఎస్ నాగరాజు, విరపసముద్రం మంజునాథ్, ఆధ్వర్యంలో అమరాపురం మండలంలోని పాత్రకే లందరికీ నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు.

# ఘనంగా శ్రీ కెంచమాంబా దేవి ఊరేగింపు

**అమరాపురం, అక్టోబర్ 3:**
మండల పరిధిలో గౌడనకుంట గ్రామంలో వెలసిన శ్రీ కేంచమాంబ దేవి ఆలయంలో శ్రీ కేంచమాంబా దేవికి ఆకు పూజ,, అభిషేకం కుంకుమార్చన, వస్త్ర అలంకరణ ప్రత్యేకంగా పూజలు అలంకరణ అర్చకులు చిదానంద స్వామి చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కెంచమాంబా దేవిని గౌడన కుంట గ్రామంలో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో శ్రీ కెంచమాంబా దేవికి భక్తులు, మహిళలు అమ్మవారికి వడ బియ్యం అందజేశారు. అమ్మవారి దర్శనానికి కర్ణాటక ప్రాంతం నుండి మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు తరలివచ్చారు అర్చకులు చిదానంద స్వామి మహా మంగళహారతి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం అందజేశారు.





పూజల్లో పాల్గొన్న భక్తులు . శ్రీ కెంచమాంబా దేవికి ఆహారతులు ఇస్తున్న మహిళలు

# విలేకరుకు నిత్యావసర సరుకులు పంపిణీ

**రొళ్ల, ఆగష్టు 3 :**
మండల పాత్రికేయులకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయదశమి సందర్భంగా మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు రోళ్ళ మండల పాత్రికేయులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసారు. ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి చొరవ తో విలేకరులకు దసరా కానుకగా కిట్లు ను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సమాజంలో విలేకరుల సేవలను గుర్తించి ఈ కిట్లు ను అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్.యస్ గురుమూర్తి, రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్ వివిఎం పాండురంగప్ప సింగల్ విండో అధ్యక్షులు అధ్యక్షుడు ఎన్ దాసిరెడ్డి మండల కన్వీనర్ జీకే ఈరన్న ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ సీనియర్ టిడిపి నాయకులు కల్లప్ప,నియోజకవర్గ ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, యువ నాయకుడు భరత్ మురళి కాన్వెంట్ అధినేత యోగానంద్ శాన్వి స్కూల్ అధినేత కె.చిత్తయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగేంద్ర బాలరాజు, నాగరాజు నారాయణ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

# బన్ని ఉత్సవం రక్తసిక్తం..

## ఇద్దరు మృతి ..
## పగిలిన తలలు ..
## విరిగిన ఎముకలు ..
## కాలిన గాయాలు ..

**ఆదోని, అక్టోబర్ 3:**
గట్టు మల్లయ్య కొండల్లో దసరా రోజు రాత్రి జరిగిన బన్నికర్రల సమరం రణరంగంగా మారింది. కర్రల రణరంగంలో ఇద్దరూ మృతి చెందినట్లు అధికారికంగా ప్రకటించారు. కానీ మరో ఇద్దరు కూడా మృతి చెందినట్లు అనధికార వార్త. కర్రల సమరంలో తలలు పగిలి రక్తం చిందింది. చేతులకు కాళ్లకు మరికొంతమందికి రక్త గాయాలు కావడం ఎముకలు విరగడం జరిగింది. ఇంకొంత మందికి కర్రల సమరంలో ఉత్సవమూర్తులు ముందుకు వెళ్లడానికి విసిరిన దివిటీలు శరీరాలకు తగిలి కాలిన గాయాలు కావడం జరిగింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలోని 80 మందికి వైద్యం అందించారు. మొత్తం 150 మంది దాకా గాయాలు తగిలాయి. ఈ కర్రల సమరంలో చిన్న చిన్న గాయాలకు స్వామివారి పసుపు బండారం పూసుకొని మళ్లీ కర్రలతో సమరంలోకి కర్రలు పట్టుకుని వెళ్లడం కనిపించింది. తీవ్ర గాయాలు తగిలిన పదిమందిలో ఏడు మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆలూరు, ఆదోని, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో క్షతగాత్రులకు వైద్య సహాయం అందిస్తున్నారు. పోలీసులు తీసుకున్నా చర్యలు ఫలించలేదు. వేలాది కర్రలు తీసుకుని ఒక్కసారిగా బన్నీ జైత్రయాత్రకు వేలాదిమంది తరలిరావడంతో ఎనిమిది వందల మంది పోలీసులు, డీఎస్పీలు, సిఐలు, స్పెషల్ పార్టీ పోలీసులు వందకు పైగా డ్రోన్లు ఉన్న ఏమి చేయలేని నిస్సాయ పరిస్థితుల్లో అధికారులు ఉండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఏ సంవత్సరం కూడా జరగని రీతిలో ఘర్షణ జరగడం అధికారికంగా ఇద్దరు, అనధికారికంగా మరో ఇద్దరు చనిపోవడం చాలా దురదృష్టకరం. కర్రల సమరంలో రెండు లక్షల మంది దాకా భక్తులు పాల్గొన్నారు. నేరనికి గ్రామం నుంచి అర్ధరాత్రి గ్రామ ప్రజలు దివిటీల వెలుతురులో గట్టు మల్లయ్య కొండలకు వచ్చారు. ఆ తర్వాత నెరణికి తండా, కొత్తపేట గ్రామాల ప్రజలు కూడా వీరికి తోడు కావడం జరిగింది. డోల్లబండ మీదకి మూడు గ్రామాల ప్రజలు ఆయా గ్రామాల పెద్దలు వచ్చి కూర్చున్నారు. ప్రజల్లో ఉన్న మనస్పర్ధలు మరిచిపోండి. గట్టు మల్లయ్య ఉత్సవ మూర్తులు వేరే గ్రామాల ప్రజల చేతుల్లోకి వెళ్లకుండా ఐక్యంగా కాపాడాలని పాల బాసలు చేశారు. నెరనికి గ్రామానికి చెందిన పెద్దమనిషి వచ్చి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు జర్నీ పత్రం ఇచ్చి అనుమతి తీసుకున్నారు. బాణాసంచా పేలింది డు ర్ బహు పరాక్ అంటూ ఒక్క పెట్టిన నినాదాలు ఎక్కడినుండి వచ్చాయో కర్రలు తెలీదు వందలాదిమంది చేతుల్లో కర్రలు పట్టుకుని జైత్రయాత్రకు బయలుదేరి పరుగులు పెడుతూ ఎత్తైన కొండకు వెళ్లి అక్కడ కొలువుతీరిన మాల మల్లేశ్వర స్వామి విగ్రహాలకు పూజ చేసి తాబేలు, అశ్వాలు, మాలవ మల్లేశ్వర స్వామి ఉత్సవమూర్తులను తీసుకొని స్వామివారి కల్యాణాన్ని జరిపే మళ్ళీ ఒకే ఊదటన మెట్లు దిగి కేకలు వేస్తూ బండారం చల్లుకుంటూ వెళుతున్న జైత్రయాత్ర చూస్తున్నవారు నివ్వెర పోయారు. స్వామి వారి జైత్రయాత్ర జరిగే రోడ్ అంతా కూడా పసుపు మయంగా మారింది. మల్లేశ్వర స్వామి రాక్షసులకు చేసిన మాట ప్రకారం పెద్దదబ్బనంతో గో రవయ్య, కాళ్ల పిక్కల నుంచి దారం వేసి లాగే రక్తం తీసి రాక్షస పడ వద్ద రక్తం చుక్కలు వదలరు. ఆ తర్వాత ఉత్సవమూర్తులతో జమ్మి చెట్టు వద్దకు వెళ్లి జమ్మి మహంకాళి మాత్రలను సందర్శించారు. అక్కడినుండి అదే దారి గుండా గట్టు మల్లయ్య పరిసర ప్రాంతాలకు వచ్చారు. జైత్రయాత్ర ఎప్పుడైతే శివసానం కట్ట వద్దకు వచ్చిందో అరికెరి, విరుపాపురం, సులువాయి, ఎల్లార్తి, బిలేహాళ్, ఆలూరు ప్రాంతాలకు చెందిన వారు విగ్రహాలను తీసుకుని వెళ్లడానికి సందు నుంచి కర్రలతో రావడంతో ఒక్కసారిగా జైత్రయాత్రకు ఎదురు కట్టెలు వచ్చాయంటూ ఉత్సవమూర్తులు చుట్టూ కర్రలు పట్టుకొని మూడంచల భద్రతలో ఉన్న భక్తులు ఒక్కసారిగా ఎదురు గా కర్రలు తీసుకుని వస్తున్న వారి వైపు వారి వైపు నిప్పులు వెదజల్లే కాగడాలని విసిరి దారి చేసుకుంటూ మరోవైపు కర్రలతో అడ్డగించిన వారినంత తలల పైన కాళ్ళ పైన ఇష్టానుసారంగా రింగు కట్టెలతో దాడులు చేయడంతో తలలు పగిలాయి, కాలు చేతులకు గాయాలు తగిలి ఎముకలు విరిగిపోయాయి, విసిరిన కాగడాలతో చాలామందికి కాలిన గాయాలు తగిలాయి. అయినప్పటికీ ఎదురుగా కర్రలతో వస్తున్న ఇతర గ్రామాల ప్రజలు కూడా కింద పడిన కాగడాలను ఉత్సవమూర్తులతో వస్తున్న గుంపులపై వేయడం జరిగింది. అలాగే ఎదురు కర్రలు తీసుకుని వస్తున్న వారు కూడా కర్రలతో దాడికి పాల్పడ్డారు. ఇరువర్గాలు ఉత్సవమూర్తుల కొరకు చేస్తున్న కర్రల సమరం ఒక్కసారిగా రణరంగ మారింది. ఎటు చూసినా తలలు పగిలిన వారి రక్తం చిందే దృశ్యాలు. కాళ్లు చేతులు ఎముకలు విరిగి కేకలు పెడుతున్న వారితో నిండిపోయి ఆ దృశ్యాలు భయాన్ని, గగుర్పాటు కలిగించాయి. ఈ దాడులు సమయంలోనే అరికెరి గ్రామానికి చెందిన కోసిగి తిమ్మప్ప, ఆదోనికి చెందిన ఆంజనేయులకు తీవ్ర గాయాలు తగిలాయి. కోసిగి తిమ్మప్ప వైద్య శిబిరంలో చనిపోయా రూ. ఆదోనికి చెందిన ఆంజనేయులు ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. ఈ రెండు మృతి దేహాలకు మాత్రమే శవపరీక్షలు నిర్వహించారు. అయితే కర్ణాటకకు చెందిన బసవరాజు, ఆలూరు కు చెందిన నాగరాజులు మృతి చెందినట్లు అనధికార సమాచారం. ఈ కర్రల సమరంలో చనిపోతే దైవసాన్నిధిలో చనిపోయారు కాబట్టి సమాచారాన్ని ఇవ్వకుండా కుటుంబ సభ్యులు తీసుకుని వెళ్లడం కూడా జరుగుతుంది. కాబట్టి నాగరాజు, బసవరాజు మృతిపై అధికార ప్రకటన వెలవడిసి ఉంది. ఈ సంవత్సరం కూడా కర్రలు గెలిచాయి, పోలీసులలాటి తలవంచింది. స్వామివారిని కొండకు చేర్చి ఆ తర్వాత మాల మల్లేశ్వర స్వామి వివాహ మహోత్సవం కన్నుల పండుగగా జరిపారు. అనంతరం ఉత్సవమూర్తులైన అశ్వాలను సింహాసనం కట్టమీద కూర్చోబెట్టి పూజలు చేశారు. దీంతో కర్రల సమరం ముగిసింది. దెబ్బలు తగిలిన వారిని జనంలోనే అంబులెన్స్ లో ఆసుపత్రులకు తరలించారు. రక్తసిక్తంతో రణరంగంగా యుద్ధాన్ని తలపిస్తూ కర్రల సమరం రక్తం మధ్యనే ముగిసింది.

### ఆదోని 6 మందికి చికిత్స
బన్నీ ఉత్సవ కార్యక్రమంలో తీవ్ర గాయాలు తగిలిన 6 మందిని అంబులెన్స్ ద్వారా ఆదోని ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నారు. చింతకుంటకు చెందిన బసవరాజు, అరికెరికి చెందిన ఎల్లప్ప, బలరాం, ఆలూరు కు చెందిన సంజీవ, హొలే బీడు గ్రామానికి చెందిన మల్లికార్జునలకు తీవ్ర గాయాలు తగలడంతో ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ,





గట్టు మల్లయ్య కొండల్లో మూడు ఉత్సవమూర్తులను కర్రల బందోబస్తు మధ్య తెస్తున్న భక్తులు












కాగడాల వెలుతురులో కర్రలు తీసుకుని వస్తున్న భక్తులు



గాయాలు తగిలిన వారికి వైద్య శిబిరంలో ప్రాథమిక చికిత్స చేస్తున్న దృశ్యం

# గొరవయ్య రక్తతర్పణం

**ఆదోని, అక్టోబర్ 3:**
మునుల తపస్సును ఆటకం కలిగిస్తున్న మనీ, మల్లా సుర అనే రాక్షసులను మాలమ్మతోపాటు మల్లేశ్వర స్వామి అశ్వాల మీద సైన్యంతో వచ్చి రాక్షసులను సంహరించినట్లు గట్టు మల్లయ్య స్వామి స్థల పురాణం ఉంది. అప్పుడు స్వామి చేతిలో మృతి చెందుతూ ఉండగా రాక్షసులు ఇద్దరు తమకు చివరి కోరికగా కోరుతూ నరబలి కావాలని విన్నవించుకున్నారు. మల్లయ్య స్వామి నరబలి కుదరదని కేవలం రాక్షస పడవద్దా రక్త చుక్కలు వేస్తామని రాక్షసులకు మాట ఇచ్చారు. ఆ మాట ప్రకారం ఉత్సవ విగ్రహాలను తీసుకుని బన్నీజైత్రయాత్ర చేస్తూ భక్తులు కర్రలతో దివిటీలతో రాక్షస పడవద్దు వెళ్లి గొరవయ్య కాళ్ళ పిక్కల నుంచి దబ్బనముతో పొడిచి దారాన్ని సందులో దూర్చి చిప్ప రక్తం తీసి రాక్షస పడవ వద్ద వేసే సంస్కృతిని ఏ సంవత్సరం కూడా గో రా వయ్యా కాళ్ల పిక్కలకు దబ్బనం గుచ్చి దారం రంధ్రంలో వేసి చిప్ప రక్తం తీసి రాక్షస పడవద్దు చల్లారు. ఈ దృశ్యం మనుషులకు భయాన్ని కలిగిస్తుంది. అయినా తమ ఆచారం అంటూ ఇప్పటికీ బన్నీ రోజున ఈ కార్యక్రమం సాగిస్తారు.





పెద్ద దబ్బనవంతో గొరవయ్య కాళ్ళ పిక్కలకు గుచ్చుతున్న దృశ్యం ,దబ్బనం కుచ్చిన తర్వాత లావుగా ఉన్న దారాన్ని కాలిపి కలలకు అటువైపు ఇటువైపు దూరించిన దృశ్యం. కర్రల సమరం

# ఉత్తరభారతానికి అధిక వర్షాలు

## పత్తి క్వింటాల్ ధర 7,500 ..
## తెల్ల జొన్నల ధర 3,600
## గోరవయ్య భవిష్యవాణి ..

**ఆదోని అక్టోబర్ 3:**
కర్రల సమరం తర్వాత గట్టు మల్లయ్య దేవాలయం పరిసర ప్రాంతాల్లో ఉన్న ఈశ్వర దేవాలయం వద్ద గోరవయ్య వినిపించే భవిష్యవాణి కి ఈ ప్రాంతం ప్రజలే కాకుండా, కర్ణాటక ఇతర ప్రాంతాల ప్రజలు కూడా చాలా ప్రాధాన్యత ఇస్తారు. అట్టాసంగా కొండలు దద్దరిలే రీతిలో సాగిన బన్నీ కర్రల సమరం తర్వాత భవిష్యవాణి వినడానికి ఒక్కసారిగా నిశ్శబ్దం ఆవరిస్తుంది. ఈశ్వర దేవాలయం పైభాగానికి వెళ్లి అక్కడ గురవయ్య భవిష్యవాన్ని వినిపించారు. ఈ సంవత్సరం పత్తి క్వింటాల్ ధర 7500, తెల్ల జొన్నల ధర క్వింటాల్ 3600 వరకు ఉంటుందని భవిష్యవాణిలో పేర్కొన్నారు. ఉత్తర భారత దేశంలో గంగాభవాని నది బయటకు వచ్చిందని కాబట్టి ఉత్తర భారతంలో అధిక వర్షాలతో అతలాకుతలం చేస్తుందని భవిష్యవాణిలో వినిపించారు. ముందుగా పసుపు బండారం చల్లి బహుపరా కంటూ నినాదం చేసి గోరవయ్య భవిష్యవాణి వినిపించారు.

### అంతా గోరవయ్యలదే..
బన్నీ ఉత్సవాల సందర్భంగా కొండపై వెలసిన మాల మల్లేశ్వర స్వామి వారిని వెండి కవచంతో అలంకరించి పూజలు చేశారు. బన్నీ ఉత్సవానికి పాల్గొన్న గోరా వయ్యలు పిల్లనగ్రోవి ఊదుతూ డమరుకం లయబద్ధంగా ఆడిస్తూ గురవయ్యలు చేసిన నృత్యాలు భక్తులు ఎంతో ఆసక్తిగా చూశారు. వాస్తవానికి గట్టు మల్లయ్య ఉత్సవాలన్నీ కూడా గోరవయ్యల ప్రాధాన్యత ఉంటుంది .



భవిష్యవాణి వినిపిస్తున్న గొరవయ్య




బన్నిలో గొరవయ్యల సందడి

# మనశంకర వరప్రసాద్ గారులో ఉదిత్ పాట

కమర్షియల్ హంగులతో చక్కటి వినోదాన్ని పంచే దర్శకుడు అనిల్ రావిపూడి కొత్త పంథాను అనుసరిస్తున్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా వెంకటేశ్‌తో 'సంక్రాంతికి వస్తున్నాం' తీసి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నారు. ఇక ఇందులోని 'గోదారి గట్టుమీద' పాటను రమణ గోగులతో పాడించి నేటి యువతరాన్ని సైతం కట్టిపడేశారు. ఇప్పుడు అలనాటి క్రేజీ గాయకుడు ఉదిత్ నారాయణ్‌తో మేజిక్ క్రియేట్ చేసేందుకు అనిల్ రావిపూడి సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. నయనతార కథానాయిక. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా సినిమాను తీసుకొచ్చేందుకు ముస్తాబు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఉదిత్ నారాయణ్‌తో ఓ పాట పాడిస్తున్నారు. 90 దశకం చివరిలో 2000 సంవత్సరం తర్వాత వచ్చిన తెలుగు సహా ఇతర భాషల్లో ఉదిత్ నారాయణ్ స్వరం శ్రోతలను ఓ ఊపు ఊపేసింది. మరీ ముఖ్యంగా తెలుగులో ఆయన పాటలకు విశేషమైన క్రేజ్ ఉండేది. చిరంజీవి నటించిన చిత్రాల్లోని 'రామ్మా చిలకమ్మా..', 'కైకలూరి కన్నె పిల్ల..', 'వానా వానా వెన్నెల వానా...' వంటి పాటలను ఉదిత్ నారాయణ్ ఆలపించారు. అవి ఎవర్‌గ్రీన్‌గా నిలిచాయి. ఇప్పుడు మరోసారి 'మీసాల పిల్ల' అంటూ తన స్వరంతో అలరించబోతున్నారు. దీనికి చిరంజీవి డ్యాన్స్, గ్రేస్ తోడైతే వెండితెరపైన నిజంగా సంక్రాంతి సందడే.




# జాతీయ అవార్డుపై విమర్శలేలా.. రాణీ ముఖర్జీ



ఇటీవల మొదటిసారి నేషనల్ అవార్డును అందుకున్న బాలీవుడ్ నటి రాణీ ముఖర్జీ ,జాతీయ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందని చెప్పారు. ఆ పురస్కారాలు ప్రకటించినప్పుడు కొన్నిసార్లు వచ్చే విమర్శలపై స్పందించారు. అవార్డులు ప్రకటించినప్పుడు ఎవరైనా ప్రశ్నిస్తే వాటి విలువ తగ్గిపోతుందన్నారు. 'దేశవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకోవడం ఆనందంగా ఉంది. మనకు నేషనల్ అవార్డు ప్రకటించినప్పుడు ప్రేక్షకులు కూడా మనం దానికి అర్హులమని భావిస్తే వచ్చే సంతోషం మాటల్లో చెప్పలేం. అలా కాకుండా 'ఆమె నటనకు పురస్కారం వచ్చిందా?. ఆమె కంటే గొప్పవారు చాలామంది ఉన్నారు' అని కామెంట్స్ వినిపించాయంటే దాన్ని అందుకున్నప్పటికీ విలువ ఉండదు. తాజాగా నాకు జాతీయ పురస్కారం వచ్చినప్పుడు అందరూ అంగీకరించారు. వారి అంగీకారం నాకు అవార్డు కంటే గొప్పగా అనిపించింది. నటీనటులకు చిన్న పురస్కారం కూడా ముఖ్యమే. ప్రేక్షకులను అలరించడమే మా ప్రధాన ఉద్దేశం. మాకు గౌరవం, గుర్తింపు వచ్చాయంటే అభిమానులు కూడా ఆనందిస్తారు' అని రాణి చెప్పారు. 2023లో విడుదలైన 'మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే' సినిమాకు గాను రాణీ ముఖర్జీ ఉత్తమ నటిగా జాతీయ అవార్డును సొంతం చేసుకున్నారు.

# నానీతో ఓజీ దర్శకుడు సుజిత్ సినిమా

నానితో సినిమాకు క్లాప్ కొట్టిన ఓజి దర్శకుడు సుజిత్

ఓజి విడుదల కాక ముందే నాని హీరోగా దర్శకుడు సుజీత్ ఓ సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏడాది దాటినా మరో అప్‌డేట్ లేకపోవడంతో ఈ చిత్రం క్యాన్సిల్ అయిందనే రూమర్స్ ఇటీవల వచ్చాయి. 'ఓజీ' ప్రమోషన్స్‌లోనే సుజీత్ వాటికి చెక్ పెట్టారు. నానితో సినిమా ఉంటుందని స్పష్టం చేశారు. తాజాగా ఈ చిత్రాన్ని ప్రారంభించారు. దసరాని పురస్కరించుకుని ఈ సినిమాని లాంఛనంగా హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ వేడుకకు హీరో వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై, ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. సంబంధిత ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. సినిమాలోనూ కలిసి నటిస్తున్నారా? అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుందని, మరిన్ని అప్‌డేట్స్ రాబోతున్నాయని నిర్మాత వెంకట్ బోయనపల్లి తెలిపారు. సుజీత్ 'ఓజీ' విజయాన్ని ఆస్వాదిస్తుండగా.. నాని 'ది ప్యారడైజ్'లో నటిస్తున్నారు. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రమిది. నానితో చేయబోయే సినిమా 'ఓజీ' యూనివర్స్‌లోకి వస్తుందా? అన్న ప్రశ్నకు ఇటీవల సుజీత్ సమాధానమిచ్చారు. తన తొలి సినిమా 'రన్ రాజా రన్' స్టైల్‌లో ఉంటుందని, 'ఓజీ' యూనివర్స్‌లో భాగం కాదని తెలిపారు. ఈ చిత్రానికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. కానీ, అధికారిక ప్రకటన లేదు.



# అభినందనల వెల్లువ



వీర లెవల్లో ఉందంటూ నటుల కితాబుదసరా పండుగ కానుకగా అక్టోబర్ 2న గ్రాండ్‌గా విడుదలైన 'కాంతార: ఛాప్టర్ 1' సినిమా ప్రేక్షకుల నుంచి విశేష స్పందన పొందుతోంది. రిషబ్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పాన్-ఇండియా ఫాంటసీ డ్రామా మరోసారి దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. భక్తి, మానవత్వం, పరబ్రహ్మ భావనల మేళవింపుతో వచ్చిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు మాత్రమే కాకుండా ఇండస్ట్రీ ప్రముఖులు కూడా అభినందిస్తున్నారు. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్ సినిమా బాగుందని ట్వీట్ చేయగా, తాజాగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మరియు అర్జున్ రెడ్డి ఫేమ్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కూడా సినిమా గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మాట్‌ఆడుతూ...కాంతార: ఛాప్టర్ 1 నిజమైన మాస్టర్ పీస్ అంటూ సినిమా గురించి ప్రశంసలు కురిపించారు. ఇండియన్ సినిమా చరిత్రలో ఇలాంటి సినిమాను ఎప్పుడూ చూడలేదు. ఇది ఓ సినిమాటిక్ ప్రభంజనం. భక్తి ఎలా ఉంటుందో రిషబ్ అద్భుతంగా చూపించారు. ఇది ఆయన ఒంటి చేత్తో తీసిన సినిమానే కాదు, ఒక ఆధ్యాత్మిక ప్రయాణం. సినిమా బీజీఎమ్‌ను ఎంతగా పొగడినా తక్కువే, అంటూ పేర్కొన్నారు. అలాగే, ప్రభాస్ తన సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ.. కాంతార: ఛాప్టర్ 1 అనేది ఒక బ్రిలియంట్ మూవీ. ఇది ఈ ఏడాది బి÷-గగెస్ట్ హిట్ గా నిలుస్తుంది. ఈ సినిమాకు అసలు శక్తి అంటే రిషబ్ శెట్టి నటన. ఆయన నటనలో కనిపించిన భక్తి, శక్తి అసాధారణం. అలాగే నిర్మాత విజయ్ కిరగండూర్ అద్భుతంగా సినిమాను రూపొందించారు. చిత్ర యూనిట్‌కు నా హృదయ పూర్వక అభినందనలు అని పేర్కొన్నారు. సినిమా విడుదలైన రోజే జూనియర్ ఎన్టీఆర్ సినిమా చూసి స్పందించగా, ఇది కచ్చితంగా మరో స్థాయిలో తీసుకెళ్లే సినిమా. రిషబ్ శెట్టికి ప్రత్యేక శు భాకాంక్షలు, అంటూ ట్వీట్ చేశారు. కేవలం ప్రేక్షకుల నుంచి మాత్రమే కాకుండా విమర్శకుల నుంచి కూడా ఈ చిత్రానికి హై రేటింగ్స్ వస్తున్నాయి. డివోషనల్ స్జబెక్ట్‌ను కళాత్మకంగా, కమర్షియల్ గా చూపించి ప్రేక్షకులను ఆలోచింపజేసేలా తీర్చిదిద్దిన విధానం ప్రశంసలందుకుంటోంది. రిషబ్ శెట్టి మరోసారి తన కంటెంట్ ఎంపికలో ఎంత విలక్షణంగా ఆలోచిస్తాడో నిరూపించుకున్నాడు. 'కాంతార: ఛాప్టర్ 1'కు మద్దతుగా స్టార్ హీరోలు స్పందించడం, సినిమా విజయం పట్ల గర్వంగా ఫీలవడం ఫ్యాన్స్‌కు సైతం ఆనందాన్ని కలిగిస్తోంది.........................................
...................................................


# ఆనాడు ఒక్కషో ప్రదర్శన కోసం శ్రమించా



కాంతారా విజయం మర్చిపోలేనిదన్న రిషబ్ శెట్టి

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఆయన గత రోజులను గుర్తుచేసుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు. 2016లో తన సినిమాను ఒక్క షో ప్రదర్శించడం కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు. ఈరోజు తనకు దక్కుతున్న గౌరవం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. 2016లో నా చిత్రం సాయంకాలం షో ప్రదర్శించడం కోసం పడిన కష్టం నుంచి 2025లో 5000కు పైగా థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించే వరకూ ఇదీ.. దర్శకుడిగా నా జర్నీ. ఈ సినీ ప్రయాణం దేవుడి దయతో పాటు మీ ప్రేమాభిమానాలను ఎప్పటికీ మర్చిపోలేను. మీ ఆదరణతోనే ఈ విజయం సాధ్యమైంది. నన్ను ఆదరించిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతల అంటూ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 2012లో 'తుగ్లక్' అనే సినిమాతో తన కెరీర్ ప్రారంభించిన రిషబ్ శెట్టి నటుడిగా, దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. మొదటిసారి 2016లో 'రిక్కీ' అనే సినిమాకు దర్శకత్వం వహించారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన ఆ సినిమా పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. 2022లో ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార'కు జాతీయస్థాయిలో గొప్ప గుర్తింపు వచ్చింది. చిన్న సినిమాగా విడుదలై బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకొని అవార్డులు తెచ్చింది. ఇప్పుడు దీని ప్రీక్వెల్‌గా వచ్చిన 'కాంతార చాప్టర్ 1'కూడా అదేస్థాయిలో ఆదరణ సొంతం చేసుకుంటోన్న విషయం తెలిసిందే.

# రాజుగారిగది-4 శ్రీచక్రం



ఆరేళ్ల గ్యాప్ తరవాత ఓంకార్ ప్రకటన తెలుగు ప్రేక్షకుల్ని భయపెట్టిన హారర్ ఫ్రాంచైజీ 'రాజు గారి గది' ఇప్పుడు మళ్లీ మెరుపులు మెరిపించేందుకు సిద్ధమవుతోంది. యాంకర్-డైరెక్టర్ ఓంకార్ ఆరేళ్ల గ్యాప్ తర్వాత ఈ సిరీస్‌లో నాలుగో భాగాన్ని ప్రకటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రం పేరు రాజు గారి గది 4: శ్రీచక్రం. తాజాగా విడుదలైన ఫస్ట్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో కాళికా మాత ఉగ్రరూపంలో దర్శనం ఇవ్వగా, ఎర్రచీరలో ఉన్న ఓ మహిళ దేవీ వైపు నడుచుకుంటూ వెళ్తుండటం హారర్, మిస్టికల్ ఎలిమెంట్స్‌ను సూచిస్తోంది. పోస్టర్‌కు జత చేసిన ట్యాగ్ లైన్ ఆసక్తి రేపుతుంది. ఈసారి కథా నేపథ్యం పూర్తిగా భక్తి, భయాల మిశ్రమంగా ఉండనుంది. 'కాళికాపురం' అనే ఊరిలోని కాళికా మాత ఆలయం, శ్రీచక్రం మహిమ, భక్తి వల్ల మేల్కొనే అమ్మవారు వంటి అంశాలతో హారర్, థ్రిల్లర్, కామెడీని మిక్స్ చేస్తూ ఓ కొత్త డైవైన్ యూనివర్స్‌ను నిర్మించనున్నట్టు చిత్రబృందం వెల్లడించింది. రాజు గారి గది హిట్ కావడంతో దానికి సీక్వెల్స్ చేస్తూ వస్తున్నారు ఓంకార్. ఇప్పటికే రాజు గారి గది2, రాజు గారి గది3 చిత్రాలు హిట్ కావడంతో రాజు గారి గది4 కు శ్రీకారం చుట్టారు. 'రాజు గారి గది 4: శ్రీచక్రం' సినిమా 2026 దసరా సందర్భంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రారంభ దశలో ఉన్న స్క్రిప్ట్ వర్క్ పూర్తయిన తర్వాత షూటింగ్ మొదలవుతుంది. 2015లో వచ్చిన 'రాజు గారి గది' బాక్సాఫీస్ దగ్గర విజయాన్ని నమోదు చేయగా, 2017లో 'రాజు గారి గది 2', 2019లో 'రాజు గారి గది 3' ప్రేక్షకులను అంతగా అలరించకలేకపోయాయి. అందుకే ఓంకార్ గ్యాప్ తీసుకుని మళ్లీ ఈ కొత్త కాన్సెప్ట్‌తో తిరిగి వస్తున్నారు. భక్తి, హారర్, థ్రిల్లర్ మేళవింపుతో 'శ్రీచక్రం' కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుంది. క్యాస్టింగ్‌కి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu… EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.